Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, సెప్టెంబరు 30, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## బిష్ణోయ్ గ్యాంగ్‌పై కెనడా ఉగ్ర ముద్ర



మాంట్రియల్: లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చినట్లు కెనడా అధికారులు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. దేశంలో భయానక వాతావరణం సృష్టించినందుకు ఈ చర్య తీసుకున్నట్లు వెల్లడించారు. కెనడాలో హింస, ఉగ్రవాదానికి ఎంతమాత్రం స్థానం లేదని తేల్చిచెప్పారు. ముఖ్యంగా ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులకు ప్రయత్నిస్తే సహించబోమని, కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ గతవారం కెనడా జాతీయ భద్రతా సలహాదారు నథాలీ డ్రౌయిన్‌తో ఢిల్లీలో సమావేశమయ్యారు.

# ‘బాకీ కార్డు’తో కాంగ్రెస్‌ను ఓడిస్తాం

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**కాంగ్రెస్ అభయహస్తం.**

**ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం**

**కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ నేత ప్రదీప్ చౌదరి**



హైదరాబాద్: ‘బాకీ కార్డు’ఉద్యమంతో కాంగ్రెస్ సర్కార్ భరతం పడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీఆర్ఎస్‌దే హవా అని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా విజయం తమదేనని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం జూబ్లీహిల్స్‌కు చెందిన టీడీపీ సీనియర్ నేత ప్రదీప్ చౌదరి తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ అబద్ధపు



# నూతన సుపరిపాలన

**జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికీ లబ్ధి**

**విదేశీ ఉత్పత్తులపై ఆధారపడకండి**

**దేశ ప్రజలకు ప్రధానిమోదీ పిలుపు**

**ఢిల్లీ బీజేపీ శాఖ నూతన కార్యాలయం ప్రారంభం**

న్యూఢిల్లీ: వస్తు సేవల పన్ను(జీఎస్టీ) సంస్కరణలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొట్టిపారేశారు. ప్రతిరోజూ అబద్ధాలు చెబుతూ, తమపై రాళ్లు విసురుతూ కాలం గడపడం తప్ప విపక్షాలకు ఇంకేమీ తెలియదని ఎద్దేవా చేశారు. ఈ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి ఎంతో లబ్ధి చేకూరుతుందని వివరించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సర్కార్ పాలనలో రూ.లక్ష ఖర్చు చేస్తే అందులో పన్నుల కింద రూ.25000 చెల్లించాల్సి వచ్చేదని, ఇప్పుడు రూ.5 వేలు చెల్లిస్తే సరిపోతుందని వెల్లడించారు. అంటే ప్రతి రూ.లక్ష ఖర్చుపై రూ.20,000 చొప్పున ఆదా అయినట్లేనని స్పష్టంచేశారు.



# స్థానిక పోరుకు సైరన్

- తక్షణమే అమల్లోకి ఎన్నికల కోడ్
- తొలుత మండల, జిల్లా పరిషత్‌ల ఎన్నికలు
- రెండు దశల్లో అక్టోబర్ 23, 27 తేదీల్లో నిర్వహణ
- నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల కౌంటింగ్
- మూడు దశల్లో జరగనున్న పంచాయతీ ఎన్నికలు
- అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో ‘పల్లె పోరు’
- ఏ రోజుకు ఆ రోజే వెలువడనున్న పంచాయతీ ఎన్నికల ఫలితాలు
- అక్టోబర్ 9న మొదలై నవంబర్ 11న ముగియనున్న స్థానిక ఎన్నికల ప్రక్రియ

హైదరాబాద్: రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నగారా మోగింది. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణీకుముదిని సోమవారం విడుదల చేశారు. తొలుత మండల, జిల్లా పరిషత్‌ల ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సమరం మొత్తం ఐదు దశల్లో జరగనుంది. మండల, జిల్లా పరిషత్‌ల తొలి విడత ఎన్నికలు అక్టోబర్ 23న, రెండో విడత అదే నెల 27న జరగనున్నాయి. గ్రామ పంచాయతీల మొదటి దశ ఎన్నికలు అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో దశ ఎన్నికలు అదే నెల 8న జరగనున్నాయి. దమొత్తం మీద అక్టోబర్ 9న మొదటి దశ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీతో మొదలయ్యే స్థానిక ఎన్నికల ప్రక్రియ, నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫలితాల వెల్లడితో ముగియనుంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల ఓట్ల కౌంటింగ్ (రెండు దఫాలకు) నవంబర్ 11న నిర్వహిస్తారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు ఏ రోజుకు ఆ రోజు సాయంత్రమే చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు. షెడ్యూల్ విడుదల చేసిన వెంటనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో (హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లాలు మినహా) ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎలక్షన్ కోడ్) అమల్లోకి వచ్చిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ప్రకటించారు.

2లో

# మహిళల ఐక్యతకు ప్రతీక.. బతుకమ్మ పండుగ



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ శుభాకాంక్షలు**

**పూలతో ఘనమైన బతుకమ్మలు, ఆటపాటలతో సంబరాలు**

**ప్రకృతి పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం**

పకృతిని.. పూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు తెలంగాణ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలోని అక్కాచెల్లెళ్లందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తీరొక్క పూలతో తయారు చేసిన ఘనమైన బతుకమ్మలతో ఆడ బిడ్డలందరూ ఆట పాటలతో సద్దుల బతుకమ్మ సంబురాలు జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## మిథున్‌రెడ్డికి బెయిల్

**పలు షరతులతో మంజూరు చేసిన కోర్టు**

**రాజమండ్రి జైలు నుంచి విడుదల**



## కరూర్ తొక్కిసలాటలో 41కి చేరిన మరణాలు

**మరికొకరి పరిస్థితి విషమం**

**విజయ్ ఆలస్యంగా రావడం వల్లేనని ఎఫ్ఐఆర్**


**ఘటనపై హైకోర్టుకు తమిళ నటుడు విజయ్**

**విజయ్‌తో ఫోన్‌లో మాట్లాడిన రాహుల్‌గాంధీ**



## ఇంధన రంగాన్ని గాడిన పెట్టాం

# విద్యుత్ భారం తగ్గిస్తున్నాం



- విద్యుత్ ట్రూ-అప్ ఛార్జీలను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- యూనిట్‌పై 13 పైసలు తగ్గింపునకు ప్రభుత్వ నిర్ణయం
- దేశంలోనే తొలిసారిగా ‘ట్రూడౌన్’ విధానం అమలు
- నవంబర్ నెల నుంచి వినియోగదారులకు ఊరట
- సమర్థ నిర్వహణ వల్లే ఇది సాధ్యమైందన్న సీఎం చంద్రబాబు
- ఇది ప్రజా ప్రభుత్వమని మరోసారి రుజువు చేశామన్న మంత్రి లోకేశ్




# గాజా ఆక్రమణ ఉండదు

## శాంతిని నెలకొల్పుతాం

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

**వైట్‌హౌస్‌లో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో భేటీ**

వాషింగ్టన్: గాజా సంక్షోభంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. గాజాను ఇజ్రాయెల్ ఆక్రమించబోదని తేల్చిచెప్పారు. ఇజ్రాయెల్%-%హమాస్ మధ్య యుద్ధానికి త్వరగా తెరపడాలన్నదే తన ఉద్దేశమని వివరించారు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు సోమవారం వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడారు. గాజాలో అస్థిరతకు చరమగీతం పాడేసి, శాంతిని నెలకొల్పే దిశగా నెతన్యాహుతో ఒప్పందానికి దరిదాపుల్లోకి వచ్చానని అన్నారు. ఈ ప్రణాళికకు అంగీకారం తెలియజేసినందుకు నెతన్యాహుకు ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. గాజాలో శాంతి సాధన విషయంలో ఇదొక చరిత్రాత్మక దినం అని వ్యాఖ్యానించారు.



# స్థానిక పోరుకు సైరన్

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక ఎన్నికల ఒక్కో దశను 15 రోజుల్లోగా ముగించేలా చర్యలు చేపడుతున్నామని ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని చెప్పారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కార్యాలయంలో డీజీపీ జితేందర్, లా అండ్ ఆర్డర్ డీజీ మహేశ్ భగవత్,పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, పీఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎస్ఈసీ కార్యదర్శి మంద మకరందలతో కలిసి ఆమె స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 31 జిల్లాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీల ఖాళీల వివరాలతో కూడిన గెజిట్‌ను అధికారులు విడుదల చేశారని తెలిపారు. ఒక్కో దశకు ఆయా తేదీలను బట్టి ఎక్కడికక్కడ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్లు విడుదల చేస్తారని చెప్పారు. ఇవి జారీ అయిన రోజు కలిపి మొత్తం మూడురోజుల పాటు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు చేసేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. హైకోర్టు స్టే ఉత్తర్వులకారణంగా..14 ఎంపీటీసీ, 27 గ్రామపంచాయతీలు, 246 వార్డులకు ఎన్నికలు జరపడం లేదన్నారు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలు, 25 గ్రామపంచాయతీలు, 230 వార్డులకు, కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని కుర్మపల్లి, రామచంద్రాపూర్ పంచాయతీలు, వీటిలోని 16 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం లేదని కమిషనర్ తెలియజేశారు.

## మహిళల ఐక్యతకు ప్రతీక.. బతుకమ్మ పండుగ

(మొదటి పేజీ తరువాయి)

పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని అన్నారు. పండుగ ప్రజల సాంస్కృతిక వైభవం, మహిళల ఐక్యతను చాటి చెప్పడంతో పాటు, అనేక సామాజిక అంశాలతో నిండి ఉందన్నారు. ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు రాష్ట్రమంతటా అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. బతుకమ్మ విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పడానికి, సరూర్ నగర్ స్టేడియంలో 10 వేల మంది మహిళలతో ప్రభుత్వం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుందని సీఎం అన్నారు. ప్రకృతి పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని .. చెరువులు, కుంటలను పదిలంగా కాపాడి భవిష్యత్ తరాలకు వారసత్వంగా అందిస్తుందని.. అందుకే బతుకమ్మ చెరువును పునరుద్ధరించిందని గుర్తు చేశారు.

## 'బాకీ కార్డు'తో కాంగ్రెస్‌ను ఓడిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

హామీలను ఎండగట్టేందుకే 'బాకీ కార్డు'ఉద్యమం ప్రారంభించామని తెలిపారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీకి భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. హైదరాబాద్‌లో ఉన్న సమస్యలతోనే ఆగమవుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతామని ఊదరగొడుతున్నారని ఎద్దేవా చేశారు. చెత్త, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలతో నగరం అల్లాడుతోందని, రోడ్ల నిర్వహణ కూడా సరిగా లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మితమైతే, కాంగ్రెస్ ఒక్క ఇటుకా పేర్చలేదన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు కాంగ్రెస్ అసమర్థ పాలనపై ఆగ్రహంతో ఉన్నారని, రైతులు ఎరువుల కోసం వచ్చి నానా ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి సునీత బంపర్ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతమవుతుందని అన్నారు. కేసీఆర్ 14 ఏళ్ల పోరాటంతో తెలంగాణ సాధించి, 10 ఏళ్ల పాలనలో దేశంలో అగ్రస్థానంలో నిలిపారని కేటీఆర్ పేర్కొన్నారు. పూలను పూజించి, ప్రకృతిని ఆరాధించి, గౌరమ్మను భక్తితో కొలిచే సబ్బండ వర్ణాల సంబురం బతుకమ్మ పండుగ.. అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని తెలిపారు.

## మిథున్‌రెడ్డికి బెయిల్..

రాజమహేంద్రవరం, మద్యం కుంభకోణంలో ఏ4 నిందితుడిగా ఉన్న రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. దీనికి సంబంధించిన తీర్పును న్యాయాధికారి పి.భాస్కరరావు వెలువరించారు. రూ.2 లక్షల పూచీకత్తును సమర్పించాలని, సోమవారం, శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు సిట్ ఎదుట హాజరుకావాలని, అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని, కేసు గురించి బయట మాట్లాడొద్దని, ల్యాండ్‌లైన్, ఆధార్‌కార్డు, మొబైల్ నంబరు కోర్టులో ఇవ్వాలని షరతులు విధించింది. జూలై 19న సిట్ అధికారులు మి?థున్‌రెడ్డిని అరెస్టు చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో 71 రోజులపాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్‌పై కోర్టు తీర్పు అనంతరం సోమవారం సాయంత్రం 5.55 గంటల సమయంలో జైలు నుంచి మిథున్‌రెడ్డి విడుదలయ్యారు. మిథున్‌రెడ్డి విడుదల సందర్భంగా జైలు బయట గుమిగూడిన వైసీపీ నాయకులు హల్‌చల్ చేశారు. వారిని నిలువరించడం పోలీసులకు తలకుమించిన భారమైంది. ఒక దశలో వైసీపీ నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. జైలు నుంచి బయటకు వచ్చాక, అక్కడ ఉన్న శ్రేణులకు మిథున్‌రెడ్డి అభివాదం చేసుకుంటూ కారెక్కారు. ఎయిర్‌పోర్టుకు వెళ్లే సీటీఆర్ఐ రోడ్డులో వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున గుమిగూడారు. సుమారు 50 కార్లు, 200పైగా బైక్‌లతో ర్యాలీ చేశారు. దీంతో ట్రాఫిక్ జామ్ అవడంతో ప్రభుత్వాస్పత్రికి వెళుతున్న అంబులెన్స్‌లు ఇబ్బంది పడ్డాయి. వైసీపీ హయాంలో ఓ కేసులో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ప్రస్తుత ఎమ్మెల్యే వాసు బెయిల్‌పై విడుదల అయినప్పుడు పోలీసులు టీడీపీ శ్రేణులను తీవ్రంగా నియంత్రించారు. ర్యాలీకి అనుమతి లేదంటూ అప్పారావు, వాసులకు అప్పటి డీఎస్పీ నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు మిథున్‌రెడ్డి ర్యాలీకి అనుమతి ఉందా? అని జనం ప్రశ్నిస్తున్నారు.

# ఇంధన రంగాన్ని గాడిన పెట్టాం...విద్యుత్ భారం తగ్గిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు కూటమి ప్రభుత్వం భారీ శుభవార్త అందించింది. దేశంలోనే తొలిసారిగా 'ట్రూడౌన్' విధానాన్ని అమలు చేస్తూ విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని చారిత్రక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రజలపై ఏకంగా రూ.923 కోట్ల భారం తగ్గనుండగా, వచ్చే నవంబర్ నెల నుంచి కొత్త ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. యూనిట్‌కు 13 పైసలు చొప్పున తగ్గిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ "దేశ చరిత్రలో ట్రూడౌన్ ద్వారా విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తున్న తొలి రాష్ట్రం మనదే. ఈ నిర్ణయాన్ని ప్రకటించడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ భారాన్ని తగ్గిస్తున్నాం" అని తెలిపారు. గత 15 నెలలుగా విద్యుత్ వ్యవస్థల సమర్థవంతమైన నిర్వహణ, సరైన ప్రణాళికల వల్లే ఈ సానుకూల ఫలితం సాధ్యమైందని ఆయన వివరించారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి చంద్రబాబు వివరిస్తూ, "ఇతర రాష్ట్రాలతో 'పవర్ స్వాపింగ్' విధానాన్ని అనుసరించడం ద్వారా విద్యుత్ కొనుగోళ్ల భారాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. డిమాండ్ ఎక్కువగా ఉండే సమయాల్లో (పీక్ అవర్స్) అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరాన్ని అధిగమించాం. ఈ విధానం వల్ల ఆదా అయిన ప్రయోజనాన్ని ఇప్పుడు ట్రూడౌన్ రూపంలో ప్రజలకు అందిస్తున్నాం" అని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఇతర సంక్షేమ కార్యక్రమాలను కూడా ఆయన ప్రస్తావించారు. 'పీఎం కుసుమ్' పథకం కింద రైతులకు ఉచితంగా సౌర విద్యుత్ అందిస్తున్నామని గుర్తు చేశారు. అదేవిధంగా, 'పీఎం సూర్యఘర్' పథకం కింద ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పూర్తి ఉచితంగా సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంలో భాగంగా బీసీ వినియోగదారులకు గరిష్ఠంగా రూ.98,000 వరకు సబ్సిడీ అందిస్తున్నట్లు వెల్లడించారు. విద్యుత్ గ్రిడ్‌ను స్థిరీకరించేందుకు రాష్ట్రంలో 1,500 మెగావాట్ల సామర్థ్యంతో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. రానున్న రోజుల్లో 'క్లీన్ ఎనర్జీ పాలసీ'ని తీసుకువచ్చి, పెద్ద ఎత్తున సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను నెలకొల్పుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. తద్వారా ప్రజలకు మరింత చౌకగా, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యుత్ రంగంలో తాము తీసుకొచ్చిన మార్పు భవిష్యత్తులో మరిన్ని అద్భుత ఫలితాలను సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంతో ప్రజలపై సుమారు వెయ్యి కోట్ల రూపాయల భారం తగ్గనుందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మరో ముఖ్యమైన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం నిలబెట్టుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. ప్రజా ప్రభుత్వం అంటే ఏమిటో తమ ప్రభుత్వం మరోసారి నిరూపించిందని ఆయన వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు (పీపీఏ) రద్దు చేయడం నుంచి మొదలుకొని, ట్రూ-అప్ ఛార్జీల పేరుతో ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు.గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యమైందని, దాని భారాన్ని ప్రజలపై మోపారని లోకేశ్ విమర్శించారు.

# కరూర్ తొక్కిసలాటలో 41కి చేరిన మరణాలు

చెన్నై: తమిళనాడులోని కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో మృతుల సంఖ్య 41కి చేరింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో సుగుణ అనే మహిళ సోమవారం మృతి చెందింది. చికిత్స పొందుతున్న వారిలో మరొకరి పరిస్థితి విషమంగా ఉండగా, మిగిలిన వారు కోలుకుంటున్నారు. బాధిత కుటుంబాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్ సోమవారం పరామర్శించారు. ఘటనపై విచారణ అధికారిగా ఉన్న డీఎస్పీ సెల్వరాజ్‌ను తప్పించి ఆయన స్థానంలో ఏడీఎస్పీ ప్రేమానంద్‌ను తమిళనాడు ప్రభుత్వం నియమించింది. సోమవారం ఎఫ్ఐఆర్‌లో విజయ్ ఆలస్యంగా రావడం, పోలీసులు విధించిన నిబంధనల్ని తుంగలో తొక్కడం, సభకు వచ్చిన జనం నీళ్లు, ఆహారం లేకపోవడం వల్ల నీరసించిపోతున్నారని, రద్దీ మరింత పెరిగితే ఊపిరి ఆడకపోవచ్చని తాము పదేపదే హెచ్చరించినా నిర్వాహకులు ఖాతరు చేయకపోవడంతోనే ఇంత పెద్ద ఘోరం జరిగినట్టు పేర్కొనడం గమనార్హం. ఇదిలావుండగా.. కరూర్ ఘటన గురించి సీఎం స్టాలిన్ వీడియో విడుదల చేస్తూ, జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. ముున్ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా రాజకీయ పార్టీలు, సంస్థలు, సంఘాల సమావేశాలకు కొత్త మార్గదర్శకాలను రూపకల్పన చేసి ప్రజల ప్రాణ రక్షణ దిశగా నిబంధనలు కఠినం చేస్తామని స్టాలిన్ పేర్కొన్నారు.

### హైకోర్టును ఆశ్రయించిన నటుడు విజయ్

తొక్కిసలాట ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, సినీనటుడు విజయ్ మద్రాసు హైకోర్టు మధురై ధర్మాసనాన్ని సోమవారం ఆశ్రయించారు. ఆయన తరపున టీవీకే ఉప ప్రధాన కార్యదర్శి ఆదవ్ అర్జున తరపున న్యాయవాదులు సోమవారం పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా నిలిపివేశారని, రాళ్లు రువ్వారని, పోలీసులు లాఠీచార్జి చేశారని పేర్కొంటూ స్థానిక డీఎంకే ఎమ్మెల్యే సెంథిల్ బాలాజీపై సైతం అనుమానాలు వ్యక్తం చేస్తూ పలు అంశాలను పిటిషన్‌లో ప్రస్తావించారు. ఓకేసును సీబీఐ విచారణకు అప్పగించాలని కోరారు. బాధితులను పరామర్శించడానికి విజయ్‌కు అనుమతి ఇవ్వాలని, గట్టి భద్రతకు ఆదేశించాలని కోరారు. అత్యవసరంగా విచారించాలని కోరినా.. అక్టోబరు 3వ తేదీన విచారించేందుకు ధర్మాసనం నిర్ణయించింది. తాజా ఘటన నేపథ్యంలో విజయ్ పార్టీ గుర్తింపు రద్దుకు ఆదేశించాలని కోరుతూ మధురైకు చెందిన న్యాయవాది సెల్వకుమార్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఇదిలావుండగా.. చెన్నై శివారులోని పనయూరు నివాసంలో ఉండే విజయ్ సోమవారం హఠాత్తుగా నగరం నడ్డిబొడ్డున ఉన్న పట్టినంబాక్కం నివాసానికి మకాం మార్చారు. కరూర్ ఘటనపై విజయ్‌తో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ఫోన్‌లో మాట్లాడారు. కాగా.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు అత్యంత సన్నిహితుడైన ఆడిటర్ గురుమూర్తిని టీవీకే సంయుక్త కార్యదర్శి నిర్మల్‌కుమార్ నేతృత్వంలోని బృందం చెన్నైలో కలిసినట్టు సమాచారం. బీజేపీ ఎంపీ హేమమాలిని నేతృత్వంలో కరూర్ ఘటనపై విచారణకు బీజేపీ అధిష్టానం కమిటీని నియమించినట్టు తెలిసింది.

### ఉరేసుకున్న టీవీకే పార్టీ నేత

కరూర్‌లో తమ పార్టీ నేత ప్రచారం సందర్భంగా చోటుచేసుకున్న ఘటనతో తీవ్ర మనస్థాపానికి గురైన విల్లుపురం జిల్లా వీరపట్టుకు చెందిన టీవీకే పార్టీ నాయకుడు అయ్యప్ప (26) ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడు రాసిపెట్టిన లేఖ ఆధారంగా పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# నూతన సుపరిపాలన

(మొదటి పేజీ తరువాయి)

సుపరిపాలనలో నూతన మోడల్‌కు శ్రీకారం చుట్టామని స్పష్టంచేశారు. ప్రధాని మోదీ సోమవారం ఢిల్లీ బీజేపీ శాఖ నూతన ప్రధాన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. తదుపరి తరం జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రజలకు చేరేలా చూడాలని బీజేపీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోని హిమాచల్ ప్రదేశ్‌లో ధరలు తగ్గించడం లేదని విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రూ.2 లక్షల దాకా ఆదాయంపై పన్ను ఉండేదని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.12 లక్షల దాకా ఆదాయంపై పన్ను తొలగించామని, జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చామని, దీనివల్ల దేశ ప్రజలకు ప్రతిఏటా రూ.2.5 లక్షల కోట్లు ఆదా అవుతాయని పునరుద్ఘాటించారు.

### కుంభకోణాల రహిత భారత్

ఎన్డీయే ప్రభుత్వం దేశానికి నూతన 'సుశాసన్ మోడల్'ను ఇచ్చిందని ప్రధాని మోదీ వివరించారు. అభివృద్ధితోపాటు దేశ రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. కుంభకోణాల నుంచి దేశానికి విముక్తి కల్పించామని, అవినీతిపై నిర్ణయాత్మక యుద్ధం చేసేలా ఆత్మవిశ్వాసం పెంచామని వెల్లడించారు. స్వదేశీ ఉత్పత్తుల ప్రాధాన్యతను మరోసారి ప్రత్యేకంగా ప్రస్తావించారు. స్వదేశీ ఉత్పత్తులను విక్రయించేలా, కొనుగోలు చేసి ఉపయోగించుకొనేలా వ్యాపారులను, ప్రజలను ప్రోత్సహించాలని బీజేపీ శ్రేణులకు



పిలుపునిచ్చారు. బీజేపీకి అధికారం ముఖ్యం కాదని, ప్రజాసేవే పరమావధి అని ప్రధానమంత్రి మోదీ వ్యాఖ్యానించారు. బీజేపీ కార్యాలయాలు తమకు దేవాలయాలతో సమానమని చెప్పారు. ఇక్కడికి వచ్చే ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. ప్రజలను, వారి ఆకాంక్షలను అనుసంధానించే వేదికలుగా బీజేపీ ఆఫీసులు పనిచేస్తాయని పేర్కొన్నారు. ఢిల్లీలోని డీడీయూ మార్గ్‌లో ఐదు అంతస్తుల భవనంలో బీజేపీ నగర నూతన కార్యాలయం ఏర్పాటైంది. దక్షిణ భారత శైలిలో ఆధునిక వసతులతో నిర్మించారు. ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ ఆఫీసు పండిట్ పంత్ మార్గ్‌లో ఉంది. దీపావళి నాటికి కొత్త భవనంలోకి మారనుంది. 825 చదరపు మీటర్ల స్థలంలో పర్యావరణ హితంగా ఈ బిల్డింగ్ నిర్మించారు. ఇందులో 200 మంది కూర్చోవడానికి వీలైన ఆడిటోరియంతోపాటు గ్రంథాలయం కూడా ఉంది. శాశ్వత భవనం లేకపోవడంతో ఢిల్లీ బీజేపీ విభాగం చాలా భవనాల్లోకి మారాల్చి వచ్చింది. అనే ప్రయత్నాల తర్వాత శాశ్వత భవనం సమకూరడం పట్ల ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సంతోషం వ్యక్తంచేశారు.

# గాజా ఆక్రమణ ఉండదు

మధ్యప్రాచ్యంలో శాశ్వత శాంతికి అడుగు ముందుకు పడినట్లేనని ఉద్ఘాటించారు. తాను ప్రతిపాదించిన శాంతి ఒప్పందాన్ని హమాస్‌తోపాటు ఇతర భాగస్వామ్యపక్షాలు సైతం ఆమోదిస్తాయని ట్రంప్ ఆశాభావం వ్యక్తంచేశారు.ఒకవేళ ఆమోదం లభిస్తే గాజాలో తక్షణమే యుద్ధానికి తెరపడుతుందని తేల్చిచెప్పారు. నెతన్యాహు మాట్లాడుతూ... గాజా విషయంలో దీర్ఘకాల పరిష్కారానికి తాము కట్టుబడి ఉన్నట్లు స్పష్టంచేశారు. అదే సమయంలో ప్రాంతీయ భద్రతను కూడా దృష్టిలో పెట్టుకోవాలని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రాచ్యంలో సాధారణ పరిస్థితులను పునరుద్ధరించే విషయంలో నెతన్యాహుతో చర్చలు ఒక భాగమేనని ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఖతార్ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ అల్%-%థానీకి ఫోన్ చేసి క్షమాపణ కోరారు. ఇటీవల ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ సైన్యం వైమానిక దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఐదుగురు మరణించారు. ఈ ఉదంతం ముస్లిం దేశాల్లో అలజడి సృష్టించింది. ఇజ్రాయెల్ తీరును ప్రపంచ దేశాలు ఖండించాయి. ఈ నేపథ్యంలో వైట్‌హౌస్‌లో డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన నెతన్యాహు అక్కడి నుంచే ఖతార్ ప్రధానికి ఫోన్‌చేశారు. దోహాపై దాడుల పట్ల విచారం వ్యక్తంచేశారు. క్షమాపణ కోరారు.



భవిష్యత్తులో మరోసారి ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ప్రకృతితో మానవ అనుబంధాన్ని గుర్తుచేసే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ: గోదావరి అంజిరెడ్డి



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29(వాయిస్ టుడే): ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భీమని విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని గుర్తుచేసే వినూత్నమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైన అంశాలన్నింటినీ పాట రూపంలో ఆలపించే అద్భుత ఘట్టం బతుకమ్మ సొంతమని అన్నారు. ఈ పండుగ ఎలా మొదలైందో చెప్పడానికి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ బతుకమ్మ అంటే తెలంగాణ అస్తిత్వం అనడంలో మాత్రం అతిశయోక్తి లేదని అన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలకు నిర్వాహకురాలు భీమని విజయలక్ష్మి పసుపు కుంకుమలతో పాటు చీరలను వాయినంగా అందజేశారు. తన ఆహ్వానాన్ని మన్నించి పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ నాయకురాళ్లు రాధ మూర్తి, పద్మ, రేణుక, గాయత్రి, మహేశ్వరి, కాంచన కృష్ణ, వినీత సింగ్, స్నిగ్ధ తో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బాధితులకు న్యాయం చెయ్యండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29( వాయిస్ టుడే): గతవారం కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం లోని సర్వేనెంబర్ 307 లో ప్రభుత్వ భూములు లో అక్రమంగా గుడిసెలు వేసుకుని ఉంటున్నారు అని చెప్పి హైడ్రాధికారులు ఇండ్లను కూల్చివేయడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలే నష్టపోయారని కావున వాళ్లకు తగిన న్యాయం చేయాలని నేడు సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హాయంలో భారీగా ప్రభుత్వ భూములు కబ్జాలు జరిగాయని దానికి అప్పటి నాయకులు, ప్రభుత్వము,అధికారులు అందరూ సహకరించడం వల్ల ప్రజలు కూడా తక్కువ ఖర్చుతో ఇంటి జాగాలు దొరుకుతున్నాయని ఆశించి ఆ స్థలాలనుకొని అక్కడ నిర్మాణాలు చేపట్టారని అప్పుడు కూల్చకుండా తాత్సారం చేసి ప్రజలు తమ కష్టార్జితం మొత్తం అక్కడ కూడబెట్టి నివసిస్తుంటే ఇప్పుడు అవి అక్రమ నిర్మాణాలని కూల్చివేయడం వల్ల వారికి తీవ్ర నష్టం కలిగిందని కాబట్టి ప్రభుత్వమే ఆ బాధితులను గుర్తించి ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇల్లు లేక డబల్ బెడ్ రూమ్ లాంటి వి ఇచ్చే ఆదుకోవాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి శ్రీనివాస్, ఇమామ్, వంశీలు పాల్గొన్నారు.



## దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర యువ నాయుకులు బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29(వాయిస్ టుడే): దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శోభాయమానంగా జరుగుతున్న దుర్గామాత పూజా కార్యక్రమాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఆయన 128, 129, 130 డివిజన్ పరిధిలోని వల్లభాయ్ పటేల్ నగర్, సూరారం తెలుగు తల్లి నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలు, ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి అర్చనలు చేసి, శక్తి స్వరూపిణి అమ్మవారి ఆశీర్వాదం అందరికీ లభించాలని ఆకాంక్షించారు.ప్రతి మండపంలో స్థానిక భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనగా, బొంగునూరి కిషోర్ రెడ్డి వారితో కలసి భక్తిశ్రద్ధలతో దర్శనాలు చేశారు. పండుగ శోభను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేవి శరన్నవరాత్రులు మన సమాజానికి ఐకమత్యం, శక్తి, స్ఫూర్తి ఇచ్చే పండుగ. అమ్మవారి ఆశీస్సులతో సమాజం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.ఈ సందర్భనలో మాజీ సర్పంచ్ కావాలి గణేష్ బీ నరసింహ రెడ్డి బీ శ్రీశైలం యాదవ్ బీ గజ్జ జగన్ ముదిరాజ్ బీ మహేష్ కాంగ్రెస్ స్థానిక నాయకులు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు..

## ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29(వాయిస్ టుడే): దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ పరిధి చంద్రగిరి నగర్ లో శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని 129 సూరారం డివిజన్ పరిధి సంజయ్ గాంధీ నగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి,నార్లకాంటి ప్రతాప్,సందీప్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,నాగ శ్రీనివాస్ రెడ్డి,కూన మహేష్ గౌడ్,శ్రవణ్,శివ,హేమంత్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం

అంబర్ పేట్: సెప్టెంబర్ 29బీ( వాయిస్ టూ డే) : అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహంకాళి అమ్మవారు సోమవారం సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో దుర్గా హోమం, కుంకుమార్చన పూజలు జరిగాయి. అనంతరం మధ్యాహ్నం రంగ ప్రదీప్ గౌడ్, బండి సామ్రాట్ గౌడ్, సింగం వినోద్ యాదవ్ ల ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పద్మ వెంకటరెడ్డి, విజయ్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు పుల్ల నారాయణస్వామి, పద్మావతి డిపి రెడ్డిలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవాసమితి ప్రధాన సలహాదారుడు డిపి రెడ్డి, చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్ గౌడ్, అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు,ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టీమిండియా గెలుపుతో బిహెచ్ఇఎల్లో సంబరాలు



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే): పాకిస్తాన్ పై భారత్ క్రికెటర్ తిలక్ వర్మ అద్భుత ఆట ప్రదర్శనతో కప్పును గెలుచుకొని భారతదేశం కీర్తినీ చాటిన సందర్భంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర లోక్ జనశక్తి పార్టీ లేబర్ సెల్ జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షుడు సురేందర్ కాంటాక్ట్ కార్మికుల మధ్యన కేకు కట్ చేసి తిలక్ వర్మకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ తిలక్ వర్మ బీహెచ్ఈఎల్ టౌన్షిప్ లో నివాసం ఉండి టౌన్షిప్ పాఠశాలల్లో చదువుకొని ఇక్కడ నుంచి మొదలైన క్రికెటర్ ఆట నేడు దేశ జట్టులో కీలకంగా మారడం మా అందరికీ ఎంతో ఆనందంగా ఉందని కొనియాడారు. ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఆటలో తిలక్ వర్మ అత్యద్భుత ఆట ప్రదర్శనతో విజయం సాధించటం ఎంత గర్వకారణంగా ఉందని అభివర్ణించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ కుటుంబ సభ్యులకి, తల్లిదండ్రి నాగరాజు కు ప్రత్యేకంగా అభినందన తెలియజేశారు.



## యూసుఫ్ గూడలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే): కాంగ్రెస్ మహిళ నాయకురాలు కాంజర్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు యూసుఫ్ గూడా లోని మహబూబ్ పంక్షన్ హాల్ లో ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సతీమణి బట్టి నందిని మాట్లాడుతూ స్త్రీ ని అందరు ఆధిపరాశక్తి గౌరవిస్తారు మహిళలు సోమవారం రోజు బతుకమ్మ,ను ఘనంగా జరుపుకోవాలని మహిళలకు బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ ఇంచార్జ్ విజయ్ రెడ్డి.. బతుకమ్మ కార్యక్రమానికి విచ్చేసిన వారికి పసుపు కుంకుపసుపు బొట్టు పట్టుచీర అందించిన కంచర్ల విజయలక్ష్మిమ పట్టుచీర అందించిన కంచర్ల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## హిందూ స్మశాన వాటికలో మరిన్ని మెరుగైన వసతుల ఏర్పాటు

### స్మశాన వాటిక ట్రస్ట్ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్

కాచిగూడ, సెప్టెంబర్ 29: హిందూ స్మశాన వాటికలో మరిని మెరుగైన వసతులను ఏర్పాటు చేసే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు స్మశాన వాటిక ట్రస్ట్ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ అన్నారు. సోమవారం కాచిగూడ లోని స్మశాన వాటిక ట్రస్ట్ కార్యాలయంలో రాజేందర్ పటేల్ అధ్యక్షతన ట్రస్ట్ ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశాన వాటికలో దహనవాటిక గద్దెలను ఆదునీకరించనున్నట్లు తెలిపారు. దిన కర్మలు చేసుకోవడానికి ప్రత్యేక హాల్స్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం, జీహెచ్ఎంసీ అధికారులు స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ప్రజా ప్రతినిధులు స్పంధిచి నిదులు కేటాయించే విధంగా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాజ్ కుమార్ విగ్. కన్నె రమేష్ యాదవ్, విజయ్ కుమార్, అనిల్ కుమార్, దల్వీర్ సింగ్, సత్యనారాయణ, డాక్టర్ కొండా శ్రీనివాస్ రావు, కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు లక్ష రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన వేముల సత్యనారాయణ, కుర్ర మనిశేఖర్ గౌడ్,మాధగుంట లక్ష్మి గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద లక్ష రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..

అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందాన్నారు.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, బైరి శివకుమార్ గౌడ్, కూన రాఘవేంద్ర గౌడ్, కృష్ణ యాదవ్, జిమ్ వేణు, మహేందర్ రెడ్డి, మక్బూల్ బాయ్, మణికంఠ, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాల్గొన్నారు.



## దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎంపీర్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- దేవి నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ భరత్ నగర్ మాల్ మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాల్ మైసమ్మ ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి రాష్ట్ర దేవాదాయ శాఖ దూపదీప నైవేద్య పథకం మంజూరుకు విజ్ఞప్తి



కూకట్ పల్లి, సెప్టెంబర్ 29(వాయిస్ టుడే) : రాష్ట్ర దేవాదాయ శాఖ దూపదీప నైవేద్య పథకం మంజూరు చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ కు విజ్ఞప్తి సప్పిడి భాస్కర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మూసాపేట్ గాంధీ బొమ్మ దగ్గర ఉన్న శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి గుడి లో జరిగే దసరా శరన్నవరాత్రుల మహోత్సవాల భాగంగా సోమవారం శ్రీ సరస్వతి దేవి అలంకారణ సందర్బంగా అమ్మ వారిని దర్శనం చేసుకుని టి పి సి సి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా సప్పిడి భాస్కర్ వారికి విజ్ఞప్తి చేస్తు మూసాపేట్ గ్రామస్తులు, భక్తుల విరాళాలు, కొంత మంది దాతలు వస్తు రూపెన, ధన రూపెన వారి సహకారం తో శతాబ్ది కాలం నాటి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం పునః నిర్మాణం పూర్తైన అయి 01 సెప్టెంబర్ 2002 నాడు కి.శే మాజీ ఉమ్మడి రాష్ట్ర మంత్రి పి. జనార్దన్ రెడ్డి 1న ఆలయం ప్రారంభోత్సవం జరిగిందని, అప్పటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం మూసాపేట్ గ్రామస్తులు, మరి కొంత మంది దాతలు, భక్తుల విరాళాల సహకారం తో ప్రతి సంవత్సరం దసరా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి నవరాత్రులలో పూజ కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుండి ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో జరిగే బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తున్న ఆర్థిక సహాయం తో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగలి అంగరంగ వైభవంగా జరుగుతుంది, అలాగే తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ దూపదీప నైవేద్య పథకంలో ఆలయానికి మరియు అర్చకునికి ప్రతి నెలకు లభించే ఆర్థిక సహాయం శతాబ్దం కాలం నాటి శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి కి కూడా రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారుల తో మాట్లాడి శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి కి మంజూరు చేయించాలని అభ్యర్థించారు తరువాత గోకర్ల లక్ష్మి నారాయణ మరియు సప్పిడి భాస్కర్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సప్పిడి వినీత్, ఎండీ నయీమ్ తదితరులతో కలిసి పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్పు, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు

యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆత్మకూరు మండలం పల్లెపహాడ్ గ్రామంలోని వివిధ పార్టీల నుండి యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఓర్సు దుర్గయ్య,సారయ్య,నాగరాజు సాంబ, గణేష్, నవీన్, ప్రవీణ్, మచ్చగిరి,రాజేందర్,శేఖర్,చందు,దాసు సారయ్య, తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.



## జిమ్ వేణు ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం రాజీవ్ గాంధీ నగర్ లో యూనివర్సల్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రులు సందర్భంగా ముఖ్య అతిథిగా మదన్ గౌడ్ విచేసి ప్రత్యేక పూజలు అలగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిమ్ వేణు మాట్లాడుతూ దేవి నవరాత్రులు విచ్చేసిన మదన్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు. యూనివర్సల్ యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించుకోవడం చాలా సంతోషకరం అలాగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సల్ యూత్ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## వెల్గుగుట్ట మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- దేవీ నవరాత్రి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హబ్సిగూడలోని వెల్గుగుట్ట మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా, ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదానం (సహపంక్తి భోజనం) కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో అనేక మంది ముఖ్య నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వీరిలో వెల్గుగుట్ట మల్లికార్జున స్వామి ఆలయ ఎండోమెంట్ అధికారిని, ఆలయ చైర్మన్ జన్ని రఘు కురుమ,గన్నారం విజయ్ కుమార్, పేట మురళీకృష్ణ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి, జంగయ్య కురుమ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి, బొపనపల్లి సుధాకర్ రెడ్డి, గణేష్ నాయక్, కంది శ్రవణ్ కుమార్ రెడ్డి, వలపు శ్రీకాంత్ రావు, వలపు శ్రీకాంత్ రావు, యద్ మల్లార్, వలపు శ్రీకాంత్ రావు, నాయక్, రాజన్న, వాసు నాయక్, సుమంత్ నాయక్, రవికుమార్, తదితరులున్నారు. ఆలయం వద్ద పండుగ వాతావరణం భక్తి, సమాజ భాగస్వామ్యంతో గుర్తించబడింది. ఈ ప్రాంతంలో నవరాత్రి యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది.



## దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రత్యేక పూజలు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 29(వాయిస్ టుడే): దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా జరిగిన ప్రత్యేక పూజలకు కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఇంద్రానగర్ భవాని సేవా సమితి అనిల్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్ , పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు మరియు కమిటీ సభ్యులు భవాని ప్రసాద్ , రాఘవేంద్ర , వంశీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## కెనడా బ్రాంప్టన్‌లో ఘనంగా బతుకమ్మ పండుగ 400 మంది సభ్యుల హాజరు

కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 29(వాయిస్ టుడే) : తెలంగాణ టెలంగాణ వాసులు కెనడా బ్రాంప్టన్ నగరంలోని మౌంట్ ప్లెజెంట్ ప్రాంతంలో బతుకమ్మ పండుగను విశేషంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో జరిగిన వేడుకలో 400 మంది సభ్యులు పాల్గొనగా, రాబోయే సంవత్సరాల్లో ఈ సంఖ్య మరింత అధికంగా పెరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. శ్రీచరణ్ రెడ్డి, నరేష్, సాయి రామకృష్ణ, వేను ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో నిర్వాహకులు స్పాన్సర్లు మరియు పాల్గొన్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా త్వరలోనే మరికొన్ని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్రాంప్టన్ ఎంపీ,"విదేశీ నేలపై ఇంతటి అద్భుతమైన ఉత్సవం జరగడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన ప్రజలు ఒకచోట చేరి తమ సంప్రదాయాలను కొనసాగించడం విశేషం" అని పేర్కొన్నారు. అలాగే సమాజాన్ని ఒక తాటిపైకి తెచ్చిన నిర్వాహకులను ఆయన అభినందించారు.



## సమాజ సిద్ధమైన తీరొక్క పూలతో అలంకరించి ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, వడ్డేపల్లి యామిని దంపతుల ఆధ్వర్యంలో సంబరాలు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29(వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర లోని కూకట్ పల్లిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, వడ్డేపల్లి యామిని దంపతుల ఆధ్వర్యంలో సహజ సిద్ధమైన గునుగు పువ్వు, తంగేడు మరియు బంతి పువ్వులతో రంగులను అద్ది సాంప్రదాయబద్ధంగా భారీ బతుకమ్మను పేర్చడం జరిగింది. వారి స్వగృహం నుంచి ప్రారంభమైన ఈ భారీ ఊరేగింపును ఘనంగా నిర్వహించి, కూకట్ పల్లీ బజరంగ్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ వేదిక వద్దకు తీసుకువచ్చారు. బతుకమ్మ ఆటపాటలతో ఆ ప్రాంతమంతా ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టిస్తూ, వడ్డేపల్లి యామిని మహిళలతో కలిసి బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంప్రదాయాల ప్రతీక అని, ఈ పండుగలో పూలతో ప్రకృతిని ఆరాధించడం ఒక ప్రత్యేకత అని తెలిపారు. మహిళల సమానత్వం, సాంప్రదాయ విలువల పరిరక్షణలో బతుకమ్మకు ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేశారు. కూకట్ పల్లి ప్రాంతంలోని పెద్ద సంఖ్యలో మహిళలు, యువతులు, కుటుంబ సభ్యులు ఈ ఉత్సవాల్లో పాల్గొని పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు.

## కుల మతాల అధికంగా ముస్లింలతో కలిసి బతుకమ్మ ఆడిన కంజర్ల విజయ లక్ష్మి

### యూసుఫ్‌గూడలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 29 : (వాయిస్ టుడే) కాంగ్రెస్ మహిళ నాయకురాలు కాంజర్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు యూసుఫ్ గూడా లోని మహబూబ్ పంక్షన్ హాల్ లో ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా బట్టి నందిని మాట్లాడుతూ స్త్రీ ని అందరు ఆధిపరాశక్తి గౌరవిస్తారు మహిళలు సోమవారం రోజు బతుకమ్మ,ను ఘనంగా జరుపుకోవాలని మహిళలకు బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ ఇంచార్జ్ విజయ్ రెడ్డి.. బతుకమ్మ కార్యక్రమానికి విచ్చేసిన వారికి పసుపు కుంకుపసుపు బొట్టు పట్టుచీర అందించిన కంచర్ల విజయలక్ష్మిమ పట్టుచీర అందించిన కంచర్ల విజయలక్ష్మి




అమ్మవారి పుట్టినరోజు మూల నక్షత్రం సందర్భంగా హైదరాబాద్ శివ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రెసిడెంట్ అంజన్న ఆధ్వర్యంలో రాధాకృష్ణ శర్మ పంతులు సహకారంతో వేదమంత్రాలతో చండి హెూమం జరిగింది. ఈ కార్యక్రమంలో పరమేష్., రఘుకుమర్, వేణు, శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్, సోమనాథ చారీ మరియు కాలనీ వాసులు అందరు పాల్గొని జయప్రదం చేశారు.

# దళితులు గిరిజనులు మైనార్టీలు వెనకబడిన తరగతుల ప్రజల క్షేమం సంక్షేమం కోరే ఏకైక పార్టీ మన కాంగ్రెస్ పార్టీ

### రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 29(వాయిస్ టుడే): స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారిగా ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా ప్రజా సంక్షేమ పథకాలను హామీలను వాగ్దానాలను అమలు చేసుకుంటూ వస్తున్న రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ ఇఇందిరమ్మ ఆశయాలను రాజీవ్ గాంధీ ఆలోచనలను సోనియమ్మ సూచనలను రాహుల్ గాంధీ గారి మార్గదర్శకాలను ఆచరిస్తూ బిసి ప్రజలంతా ఎన్నో ఏండ్ల నుండి ఎదురు చూస్తున్న 42 శాతం రిజర్వేషన్లు ప్రతిపక్షాలు దాన్ని అమలుకు నోచుకోకుండా ఎన్ని అడ్డంకులు సృష్టించినా న్యాయ పరంగా ఎన్ని అవరోధాలు ఎదురైనా అన్నిటిని ఎదుర్కొని మన రేవంత్ అన్న ఇచ్చిన మాటకు కట్టుబడి



స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం జీఓ జారీ చేసిన సందర్భంగా సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో గల మూసాపేట్ డివిజన్ లోని గ్రేటర్ హైదరాబాద్ పురపాలక సంస్థ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అని. ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ తపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, తూము సంతోష్, గోపిశెట్టి రాఘవేందర్, బాకీ, సలీం, మధు, నయీమ్, నరసింహ యాదవ్, తోటరాజు, చున్నుపాష, సచిన్, తోటరాజు ,కల్పన ,జోజమ్మ, సంధ్య, కర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లల నిబంధనను రద్దు చేయాలి

**సెక్షన్ 21/3 చట్టం 1995ను రద్దు చేయాలి....**

**తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ గాంధీ నాయక్....**



సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారికి ఇద్దరు పిల్లల నిబంధన ఉండకూడదనే సెక్షన్ 21/3 చట్టం 1995 ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎంతమంది పిల్లలు ఉన్నా పోటీకి అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు గాంధీ నాయక్ ధరావత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్, ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో ఇద్దరు పిల్లలకు మించి ఉండరాదు అనే నిబంధన ను తొలగించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీ వ్యస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ ఈ చట్టం లో ని నిబంధన ద్వారా తాము ముగ్గురు పిల్లలను కన్నందుకు రాజకీయ భవిష్యత్తు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈ నిబంధన అటెండర్ నుండి ఐఏఎస్ ఆఫీసర్ వరకు, ఏ వన్ కాంట్రాక్టర్ నుంచి క్లాస్ 1 కాంట్రాక్టర్ వరకు అన్ని రకాల సంక్షేమాలు పొందే వారికి ఎమ్మెల్యేలకు, మంత్రులకు గవర్నర్లకు న్యాయమూర్తులకు అన్ని పదవులు అనుభవించే వారికి చట్టాలను శాసించేస్తాయి వారికి ఈ చట్టం నిబంధన లేదని వీరందరికీ ఈ చట్టం చుట్టంగా ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా ఉండే ఎస్సీ, ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలు ఈ నిబంధన వల్ల పోటీకి శాశ్వతంగా దూరమయ్యే స్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జనసాంద్రత తగ్గుతున్న సందర్భాలను గమనించి కొన్ని దేశాలలో, రాష్ట్రాల్లో అధిక సంఖ్యలో పిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నారని అన్నారు. మన రాష్ట్రం కంటే అత్యధిక సంఖ్యలో జనాభా కలిగిన 14 రాష్ట్రాల్లో ఇలాంటి చట్టాలు లేవని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఎత్తివేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఈ చట్టాన్ని తొలగించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీ ప్రధానకార్యదర్శి లింగారెడ్డి,కవుడే మహేందర్, గోపాల్ నాయక్, తులసి రామ్ నాయక్, కొండే మహేందర్, మచ్చ రాజు, ఎడెల్లి భూపాల్, మచ్చ అశోక్, మచ్చ చంద్రయ్య, మచ్చబాబు, బి. వెంకట్ నాయక్, రవికిరణ్ రంగోలి శ్రీనివాస్ గౌడ్, మినీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ ఎన్నిక

సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): నాచారం ఓయూ (ఎలక్ట్రానిక్) ప్రెస్ క్లబ్ నూతన కమిటీ నీ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం సాయంత్రం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ సలహాదారులు నరసింహ రాజు (సాక్షి) అధ్యక్షులు గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, ప్రధాన కార్యదర్శి కిరణ్, ఉపాధ్యక్షులు విశ్వం గౌడ్, పనింద్ర చారి, కోశాధికారి ఫిరోజ్, కార్యదర్శి జాఫర్ తో పాటు కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.

## గ్రూప్1లో 228 వ ర్యాంక్ సాధించిన వంగ అక్షయ్ కుమార్ రెడ్డి

### డీఎస్పీగా నియామకం



సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): పట్టుదలతో చదివితే సాధించలేని ఏది లేదని గ్రూప్ 1 పోటీ పరీక్షలకు పోటీ పడి 228 వ ర్యాంక్ సాధించి డీఎస్పీ గా నియమితులయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన అక్షయ్ కుమార్ రెడ్డి కుటుంబం జగద్గిరిగుట్ట ఆల్విన్ కాలనీలో నివాసం ఉంటున్నారు. అక్షయ్ కుమార్ రెడ్డి చిన్నతనం నుండి ఇక్కడే చదివాడు. సీఏ, ఎం.ఏ ఎకనామిక్స్ పూర్తి చేసి సివిల్స్ కి ప్రిపేర్ అయ్యాడు. సివిల్ సర్వీసెస్ కి ప్రిపేర్ అయ్యాడు. అలా అవుతూనే గ్రూప్1 రాశాడు. ఏడు సంవత్సరాల క్రితం గుండె పోటుతో తన తండ్రి మరణించాడు. అయినప్పటికీ కృంగి పోకుండా తన తల్లి రేణుక ఇచ్చిన ప్రోత్సాహంతో పట్టుదలతో చదివి గ్రూప్1 ద్వారా డీఎస్పీ ఉద్యోగం సాధించాడు.కృషి, పట్టుదలతో ప్రణాళికా బద్ధంగా చదివితే ప్రతి ఒక్కరూ అనుకున్న లక్ష్యానికి చేరుకుంటారని అక్షయ్ కుమార్ రెడ్డి చెబుతున్నాడు. కన్న తల్లి తనకోసం పడ్డ కష్టమే ఈరోజు తాను సాధించిన ఉద్యోగం అని చెబుతున్నాడు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులు, బందు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రమదోపిడికి గురవుతున్న నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపజేయాలి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): దీర్ఘకాలికంగా అతి తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతున్న నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకి టైం స్కేల్ వర్తింపజేయాలని ఓయూ నాన్ టీచింగ్ కాంటాక్ట్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులు మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉన్న సమస్యను పరిష్కరించాలని ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు "మినిమం టైంస్కేల్" ను వర్తింపజేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యచందర్, ప్రదానకార్యదర్శి చేర్యాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాగిణి, ఉపాధ్యక్షులు: డాక్టర్.కె. వీరేశం, యారాల రాజేష్, కట్కూరి.శ్రీకాంత్, చంద్రశేఖర్, మహ్మద్. ముజాహెద్, మహ్మద్. హుస్సేన్ పాషా,యం. శ్రీనివాస్ రెడ్డి, మన్నే వెంకట్ ముదిరాజ్, శివకుమార్, రాజ్యలక్ష్మి, రోసిలిన్, రంగన్న, కృష్ణ, గీత, అంబరాని,ప్రభాకర్, వెంకట్ రెడ్డి, దినేష్, శ్రీనివాస్, సీతయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్తర భారతదేశ విద్యాసంస్థలు వెనక్కి వెళ్లాలి.....

### డాక్టర్ పిడమర్తి రవి



సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): నకిలీ అనుమతి పత్రాలతో చెలామణి అవుతున్న ఉత్తర భారత దేశ మార్వాడి విద్యాసంస్థలు వెంటనే వెనక్కి వెళ్లిపోవాలని మార్వాడి గో బ్యాక్ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి డిమాండ్ చేశారు. సోమవారం పద్మారావు నగర్ లోని భాటియా సెలబ్రం, డి ఎ ఎం ఎస్ ఉత్తరం భారతదేశ మార్వాడి విద్యాసంస్థలు వెంటనే తెలంగాణ రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. ఈ విద్యాసంస్థల్లో లక్షల కొద్ది ఫీజులు వసూలు చేసి విద్యార్థులకు మెడికల్ సీటు రాకుండ కాలయాపన చేసి లక్షల కొద్ది ఫీజు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి విద్యాసంస్థల వల్ల తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ కావాలనుకునే విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, చివరికి వయోపరిమితి పెరిగి డాక్టరు కావాలనే కళకు దూరమై పోతున్నారని అన్నారు. ఈ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్య బోధన లేదని కేవలం తెలంగాణ ప్రాంతంలో డబ్బులు దండుకోవడానికే ఉత్తర భారతదేశం వారు ఇక్కడ విద్యావ్యవస్థలు ప్రారంభించారని, ఇందులో విద్య లేదు కానీ అక్రమంగా లక్షల కొద్ది ఫీజు వసూలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఇకనుంచి తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర భారత దేశ మార్వాడీల షాపులు కానీ విద్యావ్యవస్థలు కానీ పెట్టరాదని పెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, మార్వాడి గో బ్యాక్ జేఏసీ రాష్ట్ర నాయకులు పాల్వాయి విజయ్, అందే కృష్ణ, దర్శనం జాన్, నక్క మహేష్, జోగు గణేష్, కల్వకుర్తి శ్రీశైలం, ఆరెకంటి శ్రీకాంత్, చాగంటి శేఖర్, కిషన్ యాదవ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రహమత్ నగర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### మహిళలతో కలిసి పాల్గొన్న మాగంటి అక్షర, దిషిర

జూబ్లీహిల్స్ 29 సెప్టెంబర్ (వాయిస్ టుడే): బతుకమ్మ వేడుకలు జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ లో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, స్వర్గీయ మాగంటి గోపీనాథ్ గారి కుమార్తెలు మాగంటి అక్షర, దిషిర బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు. అంతకుముందు కాలనీలో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి, శ్రీ పోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం వారిని స్థానిక నాయకులు, మహిళలు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అరుణ్, చోటు భాయ్, మహిళా నాయకురాలు ధనుజ, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు



## తార్నాక చింతల్ బస్తీలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు మహా అన్నదానం

నాచారం (వాయిస్ టుడే):యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు, మహా అన్నదాన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు తార్నాక చింతల్ బస్తీలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపంలో వైభవంగా పూజలు నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అసోసియేషన్ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సందీప్ రెడ్డి తదితరులు హాజరై అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తుంగ లక్ష్మణ్, హరిబాబు, మనోహర్, చిన్న, నాని, భాస్కర్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాదులోని ఎమ్మెల్యే కోటర్స్‌లో గల అతని నివాసంలో బతుకమ్మ సంబరాల్లో తమ పిల్లాపాపలతో బతుకమ్మను నిమజ్జనానికి తీసుకెళ్తున్న ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతుల దృశ్యం.

- యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)



## నాచారం అన్నపూర్ణ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

నాచారం (వాయిస్ టుడే): సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాచారం అన్నపూర్ణ కాలనీలో టిఆర్ఎస్ నాయకులు విఠల్ యాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఆడపడుచులందరూ ఒకచోట చేరి బతుకమ్మ పేర్చి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడి పాడారు.. ఆడపడుచులు తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మను పేర్చి అమ్మవారి రూపాన్ని బతుకమ్మను ప్రత్యేకంగా పేర్చారు. బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ చుట్టు తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడపడుచులు అందరూ చేయి చేయి పట్టుకొని ఆడి పాడారు. అంతేకాకుండా దాండియా పాటలతో సందడి చేశారు.. ఈ బతుకమ్మ ఉత్సవాలలో నాచారం రాఘవేంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీ మహిళలు కాంచన, బాలమని, నవ్య, ఉష, రమ, తదితర మహిళలు పాల్గొని సందడి చేశారు..

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ జిల్లా ప్రముఖులతో బానోత్ రవికి పరామర్శ





అధికార పార్టీ నాయకులు,వారి ప్రోద్భలంతో పోలీసుల వేధింపులకు తాళలేక గిరిజనుడు, బీఆర్ఎస్ నాయకుడు బానోత్ రవి ఆత్మహత్యకు ప్రయత్నించారు.ఖమ్మం జిల్లా పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం తిరుమలాయిపాలెం మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రవి సోమవారం సాయంత్రం పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ఒడిగట్టడంతో గమనించిన స్థానికులు ఆయన్ను ఆస్పత్రికి తరలించారు.సమాచారం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి,బానోత్ చంద్రావతిలు హుటాహుటిన ఖమ్మంలోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి చేరుకుని రవిని పరామర్శించారు.కాంగ్రెస్ నాయకులు, పోలీసుల అరాచకత్వాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అక్రమాలు,అరాచకాలు, దౌర్జన్యాలు, వేధింపులకు వెంటనే స్వస్తి పలకాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో ఘోర పరాజయం తప్పదని హెచ్చరించారు.తమతో పాటు, బీఆర్ఎస్ కొండంత అండగా ఉంటుందని బాధితుడు రవి,ఆయన కుటుంబ సభ్యులకు రవిచంద్ర,మధు,సత్యవతి ,వెంకటవీరయ్య, ఉపేందర్ రెడ్డిలు భరోసానిచ్చారు.రవికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా డాక్టర్లను వారు కోరారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
మంగళవారం, 30 సెప్టెంబరు 2025



## రాజన్న సిరిసిల్ల జిల్లాలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలం కొత్తపల్లి గ్రామంలోని వివిధ మండపాలలో కొలువు తీరిన అమ్మవారి దర్శించుకుని, తీర్థ ప్రసాదులు స్వీకరించిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి. వివిధ సంఘాల యూత్ సభ్యులు చిరు సన్మానం చేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడె రమేష్ , ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్,మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్, మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్, బిజెపి నాయకులు అక్కపల్లి నవీన్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శులు మల్లేశం, విగ్నేష్ ,బిజెపి సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్ , సందేవేని రాజు, రాజేందర్ రెడ్డి ,గణేష్ రెడ్డి , అనిల్ రెడ్డి ,శ్రవణ్ యాదవ్ భాస్కర్ రెడ్డి, మధు యాదవ్ ,హనుమాన్లు, బిజెపి కార్యకర్తలు,వివిధ సంఘాల యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## ఊరు ఊరా మారుతున్న సద్దుల బతుకమ్మ వేడుకలు: సిరిసిల్ల

**స్థానిక పురోహితులు, పండితుల సూచన ప్రకారం సద్దుల బతుకమ్మ వేడుకల్లో మార్పులు**

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లాలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో మార్పులు. గంభీరావుపేట్, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాల్లో 29 తేదీ, సోమవారం రోజున సద్దుల బతుకమ్మ వేడుకలు. నిర్వహిస్తున్నారు. సిరిసిల్ల లో పలు ఏరియాలలో 30 తేదీ మంగళవారం రోజున సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం వేములవాడ లో ఏడు రోజులలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తారు. మిగతా చోట్ల తొమ్మిది రోజులలో నిర్వహిస్తారు. కానీ ఈ సంవత్సరం స్థానిక పురోహితులు, పండితుల సూచన ప్రకారం సద్దుల బతుకమ్మను పలుచోట్ల నేడు, కొన్నిచోట్ల రేపు వేడుకలు నిర్వహిస్తున్నారు. సద్దుల బతుకమ్మ రెండు రోజులు జరుపుకోవడం ఇదే తొలిసారి. ఇలా ఎప్పుడు రెండు రోజులు వేరువేరుగా జరుపుకోవడం విచిత్రంగా ఉంది అని స్థానిక మహిళలు తెలిపారు. జిల్లాలో షాపింగ్ మాల్, పూజ సామాగ్రి కొనుగోళ్ల తో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. మరోవైపు పుట్టింటికి వెళ్లే వాళ్ళ ఆడపడుచులతో బస్టాండ్ ఏరియా రద్దీగా మారింది.

# రజనీకాంత్ సంగానిని బతుకమ్మ వేడుకలకు ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే) వేములవాడలో బతుకమ్మ వేడుకలుకు GMA కన్వీనర్ రజనీకాంత్ ను ఆహ్వానించిన ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలోనే వేములవాడకు ఎక్కడలేని ప్రత్యేకత వేములవాడలోనే ఉన్నది వేములవాడ పట్టణంలో సద్దుల బతుకమ్మ పండుగను ఏడు రోజులకు నిమజ్జనం చేయడం ఇక్కడ ప్రత్యేకత, సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు, యువతులు, పిల్లలు, బతుకమ్మ ఆట పాటలతో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిచే విధంగా బతుకమ్మ వేడుకలు వేములవాడలో అంగరంగ వైభవంగా జరుగుతాయని అన్నారు. అనంతరం ఇటీవలే అమెరికాలో నిర్వహించిన మున్నూరు కాపు మహాసభ కు అది శ్రీనివాస్ అసెంబ్లీ కారణం గా రాలేకపోయాను అని వీడియో రూపంలో శుభాకాంక్షలు తెలియజేసారు భవిష్యత్తు లొ వారు చేసే కార్యక్రమలకు తప్పకుండ పాల్గొంటానని తెలిపారు. కార్యక్రమం మహాసభ విజయవంతం గా నిర్వహించి ఇండియా కు వచ్చిన రజినీకాంత్ మహాసభ మెమొంటో జ్ఞాపికనువిప్ ఆది శ్రీ నివాస్ కు అందజేశారు. వీరి వెంట సంఘ ప్రముఖులు కొండ దేవయ్య పటేల్, కొత్త లక్ష్మణ్ పటేల్, వంగల రమేష్ ఉన్నారు ఉన్నారు.







## సరస్వతి మాతగా కనకదుర్గాదేవి

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 29 : దేవి శరన్ననవరాత్రులను పురస్కరించుకొని ఎస్ఆర్ఆర్ తోట కనకదుర్గ దేవస్థానం నందు కనకదుర్గ అమ్మవారు సోమవారం చదువుల తల్లి సరస్వతిదేవి గా అమ్మవారు భక్తుల కు దర్శనం ఇచ్చారు. సోమవారం అశ్వయుజ శుద్ధ సప్తమి మూల నక్షత్రం కావడంతో ప్రధాన అర్చకులు పాలకుర్తి ఆంజనేయ శర్మ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు గత ఏడు రోజులుగా జరుగుతున్నటువంటి కార్యక్రమాలలో వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందడం జరుగు తుంది.సోమవారం కార్యక్రమాలలో భాగంగా అమ్మవారికి ప్రతిరోజు జరిగే చండీ హెూమాలతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది.



## పోయిరా గౌరమ్మ ఉయ్యాలో... బంగారు గౌరమ్మ ఉయ్యాలో... గంగమ్మ ఒడికి చేరిన గౌరమ్మ

**ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు...**
**పూలవనంగా మారిన తెలంగాణ పల్లెలు...**
**ముగిసిన బతుకమ్మ పండుగ సందడి...**



తొర్రూరు, సెప్టెంబర్ 29 వాయిస్ టుడే : బతుకమ్మ...బతుకమ్మ... ఉయ్యాలో... పోయిరా బతుకమ్మ ఉయ్యాలో... బంగారు గౌరమ్మ ఉయ్యాలో... పోయిరా గౌరమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు పాడిన బతుకమ్మ పాటలతో సోమవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా సద్దుల బతుకమ్మ ఆటలు, పాటలతో మారుమోగాయి. తెలంగాణ ప్రాంత ప్రజలకు ప్రధానంగా మహిళలు, ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ వేడుకలు సద్దుల బతుకమ్మ వేడుకతో సోమవారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. తెలంగాణ వారసత్వానికి సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను ముందు తరాలకు అందిస్తూ తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో సోమవారం సద్దులబతుకమ్మ కార్యక్రమంతో ఘనంగా బతుకమ్మ వేడుకలు ముగిసాయి. మహాలయ అమావాస్య రోజున ఈనెల 21వ తేదీన ఎంగిలిపూల బతుకమ్మ తో మొదలయిన ఈ బతుకమ్మ పండుగ వేడుకలు తొమ్మిది రోజులపాటు అత్యంత ఘనంగా కొనసాగి సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలతో ఘనంగా ముగిసాయి. తెలంగాణ ప్రాంతంలో మహిళలు బతుకమ్మ పండుగ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం గత కొన్ని తరాలుగా ఆనవాయితిగా వస్తున్నది. బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు ప్రకృతిలో లభించే వివిధ రకాల తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి సుందరంగా అలంకరించారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకల్లో భాగంగా గ్రామాల్లోని దేవాలయాలు, పెద్ద చెరువుల వద్ద మహిళలలంతా పెద్ద సంఖ్యలో బతుకమ్మలు చేత పట్టుకుని బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలతో సందడి చేశారు. బతుకమ్మ ఆటలు అనంతరం తాము అందంగా అలకరించి తీసుకువచ్చిన సద్దుల బతుకమ్మలను ఎంతో భక్తి శ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా చెరువుల్లో నిమజ్జనం చేశారు. గౌరమ్మ తల్లి చల్లగా చూస్తే వచ్చే సంవత్సరం మరింత ఆనందోత్సాహాలతో బతుకమ్మ వేడుకలకు హాజరవుతామని అనుకుంటూ సంతోషంగా ఇండ్లకు చేరుకున్నారు.

# మున్నూరు కాపుల ఐక్యతను ప్రపంచానికి చాటిన ఫౌండింగ్ కన్వీనర్ రజనీకాంత్ సంగానిని సన్మానించిన మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్

**- మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్**



వేములవాడ, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే): ఆగష్టు 30 న అమెరికా లో జిఎంఏ మహాసభ ను 7 ఖండాల్లో గల 196 దేశాల్లోని కమ్యూనిటీ ఐక్యత కూ కృషి చేసే మున్నూరు కాపుల్ని ఒక్క చోటున చేర్చి ఆత్మీయ సమావేశం నిర్వహించి ఐక్యత నూ ప్రపంచాన్ని కీ చాటిన కన్వినర్ రజినీకాంత్ పటేల్ సంగాని ని వేములవాడ రాజరాజేశ్వరి మున్నూరు కాపు సత్రం లో ఘనంగా సన్మానించిన మున్నూరు కాపు పటేల్స్. రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ అమెరికా వాషింగ్టన్ లో నిర్వహించిన మున్నూరు కాపుల ఖ్యాతిని ఐక్యతను ఖండంతరాలకు తెలిసేలా నిర్వహించిన కార్యక్రమం విజయవంతం అయిందని రజినీకాంత్ సంగాని చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపుల ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తెలియపరచినటు వంటి రజనీకాంత్ కు అభినందనలు తెలియజేస్తూ ఎల్లప్పుడూ కాపుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న రజినీకాంత్ సంగాని కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మున్నూరు కాపు కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎల్లవేళలా మున్నూరు కాపుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారం కుమార్ ఎక్స్ కౌన్సిలర్,కూరగాయల కొమురయ్య,కూరగాయల మల్లేశం,కొండ కనుకయ్య,నంది కిషన్,ఇప్పపుల అజయ్,బొందిలా మహేష్,శంకర్,పోచట్టి నామాల మరియు జిల్లా మండల అధ్యక్షులు ప్రముములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సిరిసిల్ల పట్టణ పటేల్ సగం ఆధ్వర్యంలో కల్లూరి రాజు పటేల్ , శ్రీనివాస్ పటేల్ సిరిపురం , రాము పటేల్ అగ్గి ,శ్యాము పటేల్, సిరిసిల్ల పట్టణం లొ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లొ పటేల్స్ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ , పటేల్ యూత్ ఫోర్స్ జర్నలిస్ట్ ఫోరమ్ వ్యవస్థాపకులు కొత్త లక్ష్మణ్ పటేల్ , జగిత్యాల కన్వినర్ రమేష్ పటేల్ వంగల పాల్గొన్నారు.





## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎం. హరిత

**శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు**



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్ గా ఎం. హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం. హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెంకట్రావుపేట-బావుసాయి పేట రెండు ఊర్లు మధ్యలో వాగు పై వంతెన నిర్మించాలి



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం లోని వెంకట్రావు పేట, బావుసాయి పేట మధ్యలో ఉన్న మూల వాగు దాటుకొని మండల కేంద్రానికి, ఇతర ప్రాంతాలకు ఈ వాగు దారి నుండి వెళ్లాల్సిన పరిస్థితి. వర్షం కురిసింది అంటే వాగు దాటడం కష్టం. వాహనాలు కూడా వెళ్లలేవు. స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు, ఇతర ప్రయాణికులకు వర్షాలు కొట్టే సమయంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డు రెండు మండలాలను కలుపుతుంది. మొన్నటి వర్షాలకు రోడ్డు పూర్తి శిథిలావస్థకు చేరింది. మూలమలుపు వద్ద రోడ్డు ఉందన్న ఆనవాలు లేకుండా పూర్తిగా కోతకు గురైంది. గతంలో ఎన్నోసార్లు రోడ్డు రిపేరు చేసిన, చిన్న వర్షానికి కొట్టుకుపోతుంది. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఈ ఇబ్బందులు తప్పడం లేదు. ఇక్కడ హైలెవెల్ వంతెన నిర్మించడమే శాశ్వత పరిష్కారమని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మర్యాదపూర్వకంగా బండి సంజయ్ ని కలిసిన మూకాస రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ ఫౌండింగ్ కన్వీనర్ రజనీకాంత్ సంగాని, మున్నూరు కాపు జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్



వేములవాడ, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే): అమెరికా వాషింగ్టన్ డీసీ లో గ్లోబల్ మున్నూరు కాపు మహాసభలు విజయవంతం చేసుకొని ఇండియా వచ్చిన తర్వాత కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కలసి అమెరికా లో జరిగిన పోగ్రామ్స్ గురించి వివరించి చెప్పాడం జరిగింది ఫౌండింగ్ కన్వీనర్ రజనీకాంత్ తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ కొత్తలక్ష్మణ్ పటేల్ వంగల రమేష్ పటేల్, కేంద్ర మంత్రి బండి సంజయ్ కి జిఎంఎ మహాసభ మెమెంటో మరియు ప్రత్యేక సావినిర్ ను వారికి అందజేశారు.

కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర కమిటీ నుండి. తెలంగాణ లో మున్నూరు కాపుల జనాబా లెక్కల కోసం మున్నూరు కాపు సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది. మొదటి విడతలో ప్రతి జిల్లా కు పది వేల సభ్యత్వం బుక్స్ జిల్లా మండల గ్రామ కమిటీ సభ్యులకు అందజేస్తున్నాం అని బండి సంజయ్ కి చెప్పడం జరిగింది. వచ్చే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్ల వరకు తెలంగాణ రాష్టములో మున్నూరు కాపుల జనాభా లెక్కలు పూర్తి చేస్తాం అని చెప్పడం జరిగింది. మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్స్ బడి సంజయ్ కి మున్నూరు కాపుల పేరు ప్రక్కన పటేల్ గెజిటెడ్ అధికారికంగా ప్రకటించడం ద్వారా అందరకి న్యాయం జరుగుతుంది అని అన్నారు. స్టేట్ మీడియా సెక్రటరీ వంగాల రమేష్ పటేల్ కలసి మహాలక్ష్మి అమ్మవార్ల దర్శనం చేసుకోడం జరిగింది.







## ఖమ్మంలో బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగాపాల్గొన్న ఎంపీ వద్దిరాజు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మంలో సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ సందర్భంగా పలు చోట్ల జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఖమ్మం తెలంగాణ భవన్,47వ, 48డివిజన్లలో జరిగిన బతుకమ్మ సంబురాలలో ఎంపీ రవిచంద్ర పాల్గొని ఆడి పాడారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మహిళలకు బతుకమ్మ, ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రతో కలిసి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షులు తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, పలువురు కందాళ ఉపేందర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు గుండాల కృష్ణ,తోట రామారావు,మాటేటి నాగేశ్వరరావు,మాటేటి కిరణ్,కార్పోరేటర్లు తోట గోవిదమ్మ,మాటేటి అరుణ తదితర ప్రముఖులు ప్రముఖులు పాల్గొన్నారు.ఆ తర్వాత కుర్మా సంఘం నాయకుల ఆహ్వానం మేరకు ఎంపీ వద్దిరాజు బీరప్ప స్వామి ఆలయాన్ని సందర్శించారు.




## జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు ఘనంగా ఆయుధపూజ

**ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 29: సోమవారం హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్ సీఐలు,ఆర్ఐలు ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా ఈరోజు ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులు సిబ్బందికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా పోలీసు అధికారులు సిబ్బందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ను దర్శించుకున్న పాట్నా హైకోర్టు న్యాయమూర్తి గున్ను అనుపమ చక్రవర్తి



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కు స్వామి వారిని దర్శించుకున్న పాట్నా హైకోర్టు న్యాయమూర్తి గున్ను అనుపమ చక్రవర్తి, వారి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు, పూర్వకుంభంతో సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. వారు ప్రత్యేక పూజలు చేశారు. పూజల తరువాత వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం అందజేశారు.



## వేములవాడలో ప్రభుత్వ విప్ కుమారుడి వినూత్న సేవా కార్యక్రమం

**శాలువలను గౌన్లుగా మలిచి నిరుపేద చిన్నారులకు పంపిణీ**

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 29 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తనయుడు ఆది కార్తీక్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. వివిధ సందర్భాల్లో ఆది శ్రీనివాస్‌కు వచ్చిన శాలువలను



Honor to Humanity పేరుతో చిన్నారుల కోసం గౌన్లుగా కుట్టించి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.వేములవాడ పట్టణంలోని పలు కాలనీలలో జరిగిన కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఆది శ్రీనివాస్ పాల్గొని గౌన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి వచ్చిన శాలువలను గౌన్లుగా మలిచి పంపిణీ చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. మా కుమారుడు ఆది కార్తీక్ ఆలోచనతోనే ఈ కార్యక్రమం చేపట్టామని, వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆది కార్తీక్‌ను అభినందిస్తున్నామని అన్నారు. గౌరవార్థం వచ్చిన శాలువలను సేవాభావంతో గౌన్లుగా మలిచి పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, వీటిని తయారు చేసే ప్రక్రియలో పలువురికి ఉపాధి లభిస్తోందని, శాలువలు ఉపయోగంలోకి రావడం పట్ల తృప్తి కలుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింతగా ముందుకు తీసుకెళ్తామని, ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





## తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ పండుగ మంత్రి పొన్నం ప్రభాకర్

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 30 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ చెరువు వద్ద బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలిస్తూ మరియు బతుకమ్మ ఆడుతున్న మహిళలతో చిన్న, పెద్ద అందరికీ ఆత్మీయంగా పలుకరిస్తూ అందరికీబతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

బతుకమ్మ వేడుకలు జరుగుతున్న రేణుక ఎల్లమ్మ చెరువు వద్ద ఏర్పాట్లు పరిశీలించారు.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.. అంతేకాకుండా మహిళలతో కలిసి సద్దుల బతుకమ్మ ఉత్సవంలో పాల్గొని ఆనందంగా సంతోషంతో పండగ చేసుకోవాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతిక అని తీరక పూలతో బతుకమ్మను పేర్చి ఆడబిడ్డలంతా ఒకచోట చేరి ఆటపాటలతో ఆనందంగా జరుపుకునే తెలంగాణ సాంస్కృతిక పండుగ బతుకమ్మ అని బతుకమ్మ అనేది తొమ్మిది రోజులు అమ్మవారికి ఒక్కొక్క రోజు నైవేద్యంగా సమర్పిస్తారని తెలియజేశారు అంతేకాకుండా దసరా పండుగను ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ప్రజలందరికీ ఏ కష్టం రాకుండా ఆ భగవంతుడు అందరికీ ఆయురారోగ్యాలు కలగజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు మరియు అధికారులు ఏర్పాట్లు బాగా చేశారని పోలీస్ సిబ్బందికి రెవెన్యూ సిబ్బందికి మున్సిపల్ సిబ్బందికి వారి వృత్తి ధర్మం సక్రమంగా నిర్వహించినందుకు అభినందనలు తెలియజేశారు. చెరువు అలుగు పోస్తుండడడంతో చెరువు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు..మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. స్థానిక నేతలు అధికారులతో కలిసి హుస్నాబాద్ చెరువులో స్పీడ్ లో ప్రయాణం చేశారు.. బతుకమ్మ పండగ ఉత్సవాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడ%శీ% లింగమూర్తిపురపాలక సంఘ కమిషనర్ మల్లికార్జున గౌడ్, సింగిల్మిండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పోలీసు అధికారులు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన ఆసుపత్రి సింగరేణి సఫాయి కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 29: భారత ప్రభుత్వ గృహ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ & జల శక్తి మంత్రిత్వ శాఖ మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మన ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్ పా గౌతం పోత్రు ,సూచనల మేరకు సెప్టెంబర్ 17 వ తారీఖు నుండి అక్టోబర్ 02 వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తముగా నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం లో భాగముగా "సఫాయి సురక్ష శివిర్స్" అనే నినాధం తో కార్పొరేట్ కొత్తగూడెం ఏరియా లలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు సఫాయి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు ఈ రోజు అనగా 29.09.2025 న ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. అలాగే రేపు అనగా 30.09.2025 నాడు కూడా ఈ ప్రత్యేక వైద్య శిబిరం కొనసాగుతుందని చీఫ్ మెడికల్ ఆఫీసర్ తెలిపారు. కావున కార్పొరేట్ కొత్తగూడెం ఏరియా పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్టు సఫాయి కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్య పరీక్షలకు వచ్చే వారు రక్త పరీక్షల కొరకు ఉదయం 8 .00 గంటల లోపు రావాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ తెలిపారు.

## "స్వచ్ఛ సిరిసిల్ల"కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సంజీవయ్య నగర్ లో కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జ్ రెడ్డి మల్ల భాను" స్వచ్ఛ సిరిసిల్ల"కార్యక్రమం నిర్వహించారు. వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడడంతో మొరం తో గుంతలు నింపారు. రోడ్ల మరమ్మత్తులు, నూతన వీధి దీపాలు ఏర్పాటు చేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. బతుకమ్మ దసరా పండుగను పురస్కరించుకొని" స్వచ్ఛ సిరిసిల్ల" కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు మహిళా అధ్యక్షురాలు గాజుల విజయలక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అన్నారపు శ్రీనివాస్, బాలసాని రాజు, చేనేత సెల్ వార్డు అధ్యక్షులు సిద్ధరామయ్య, ఎస్టీ సెల్ వార్డు అధ్యక్షులు బుక్య రవి నాయక్, పట్టణ జనరల్ సెక్రెటరీ నందు, ఎస్సీ సెల్ వార్డు అధ్యక్షులు నరసయ్య, యువజన కాంగ్రెస్ వార్డు అధ్యక్షులు కొండ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**"దాండియా" కార్యక్రమం నిర్వహించిన బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్**



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరయ్యారు. చిరు సన్మానం చేశారు . కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడేపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి,జిల్లా సెక్రెటరీ కర్నె హరీష, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి పల్లం అన్నపూర్ణ జిల్లా మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు పండుగ మాధవి, సిరిసిల్ల పట్టణం మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి వైశాలి, ఎల్లారెడ్డిపేట మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ, బిజెపి సీనియర్ నాయకురాలు పోకల భవాని, జయ శ్రీ, కౌసల్య ,పూజిత, మహిళలు,చిన్నపిల్లలు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చిన మహితాపూర్ కనకదుర్గ దేవి

**- అక్షరాభ్యాసంతో శరన్నవరాత్రి ఉత్సవాల వైభవం**



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామ శ్రీగిరి పర్వతంపై కొలువుదీరిన కనకదుర్గ దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.పదకొండు రోజుల నవరాత్రి వేడుకల్లో ప్రతి రోజు అమ్మవారు వేర్వేరు అవతారాల్లో భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదించడం విశేషం.ఎనిమిదవ రోజు మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారు సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చారు.తెల్లని వర్ణం, వాద్యయంత్రాలతో చేసిన అలంకారంలో కనకదుర్గ అమ్మవారు భక్తులకు జ్ఞానప్రదాత సరస్వతిగా శోభాయమానంగా కనువిందు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి, "జయ జయ దేవి శరన్నవరాత్రి" నినాదాలతో మారుమ్రోగింది.

**చిన్నారులకు అక్షరాభ్యాసం**

ఈ ప్రత్యేక సందర్భంలో ఆలయ అర్చకులు క్యాషనూరి జగదీశ్వర్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకువచ్చి దేవి సాక్షిగా మొదటి అక్షరాలను రాయించి సంప్రదాయ బద్ధంగా విద్యారంభం చేశారు."అమ్మవారి ఆశీర్వాదంతో చదువులో రాణించాలి" అనే తల్లిదండ్రుల విశ్వాసంతో ఈ కార్యక్రమం శోభాయమానమైంది. నవరాత్రి వేడుకలలో భాగంగా ప్రతిరోజు జరుగుతున్న ప్రత్యేక అలంకార దర్శనానికి భక్తులు దూర దూర ప్రాంతాల నుండి తరలివస్తున్నారు.సరస్వతి రూప దర్శనానికి ప్రత్యేకంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేసి సేవలందించారు.



## బీసీ మహిళలు రాజకీయంగా ఎదగాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు**

హుజూర్ నగర్ సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీ మహిళలు రాజకీయంగా ఎదగాలని సామాజికంగా రాజకీయంగా విద్య ఉద్యోగాలలో మహిళా లు ఎదిగినప్పుడే సమాజంలో 50 శాతం ఉన్న బీసీలకు సముచిత న్యాయం జరిగినట్లు అవుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం మేళ్లచెరువు గ్రామంలో బిసి సంక్షేమ సంఘం మేళ్లచెరువు మహిళా అధ్యక్షురాలు ఆలేటి నవ్య అధ్యక్షతనమహిళ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బీసీ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని దానిలో భాగంగానే అతి త్వరలో బీసీ శిక్షణ తరగతులు కార్యక్రమాన్ని హుజూర్ నగర్ నియోజకవర్గంలో ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వతంత్రం వచ్చి 70 ఏళ్లు దాటినప్పటికీ బీసీ మహిళలు అనేక విషయాలు వెనుకబడి ఉన్నారని వాళ్లని చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా అనేక సామాజిక కార్యక్రమాల్లో బిసి మహిళల్ని భాగస్వామ్యం చేసే కార్యక్రమం చేపడుతున్నాం అన్నారు. ప్రతి వార్డులో మహిళా కమిటీలు ఏర్పాటు చేసి మేళ్లచెరువు గ్రామంలో బిసి మహిళలను ఒక శక్తివంతంగా తయారు చేసే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు.అనంతరం మేళ్లచెరువు గ్రామంలోని 13వ వార్డు అధ్యక్షురాలుగా పసుపులేటి లక్ష్మి, 14వ వార్డు ఉపాధ్యక్షులుగా లంకెమల్ల కామేశ్వరమ్మ, కొలగాని వెంకటరమణ , 15 వార్డ్ యూత్ అధ్యక్షుడిగా కొలగాని శివ, ఐదవ వార్డు మహిళా అధ్యక్షురాలుగా తమ్మిశెట్టి వెంకమ్మ, ఐదవ వార్డు యూత్ మహిళా అధ్యక్షులుగా ఉప్పతల వీర కుమారి, ఆరో వార్డు మహిళా అధ్యక్షులు వేముల అన్నెమ్మ నీ నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు బిసి మహిళా సంఘం నాయకులు 14 వార్డు అధ్యక్షులు కంచి అమ్మాజీ, లంకెమల్ల సీతమ్మ మరియు బీసీ సంఘం నాయకులు పసుపులేటి రామారావు, జల్లా నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



హుజూర్ నగర్ సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ టీచర్స్ కాలనీలోని వేంచేసి ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో దసరామహోత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తూ మూలా నక్షత్రం కావున సరస్వతి దేవిగా భక్తులకి దర్శనమిచ్చిన అమ్మవారు అమ్మవారి మూలవిరాటికి పంచామృతములతో అభిషేకం చేసిన పవన్ అయ్యవారు శిష్యుడు అఖిల్ అయ్యవారు ఆధ్వర్యంలో అమ్మవారు రజిత కవచముతో వెలిగిపోతూ భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు అభిషేకము కుంకుమ పూజ చండీ హెూమం సాయంత్రం వేళ ప్రతిరోజు పల్లకి సేవ నిర్వహిస్తున్న పురోహితులు ఈ సందర్భంగా ఒక కరపత్రాన్ని ఆవిష్కరించారు అమ్మవారి బీజాక్షరీ మంత్రం పిల్లల చేత రాయించి అమ్మవారి హుండీలో వేయించడం వల్ల ఆ బీజాక్షరం రాయడం వల్ల పిల్లలకి మంచి చదువు జ్ఞానం హిందూ ధర్మం ప్రాముఖ్యత పలు విషయములు వారికి అర్థమవుతాయి అని ఈ సందర్భంగా తెలియజేశారు అదేవిధంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ చైర్మన్ సోమ లక్ష్మమ్మ సరస్వతి కమిటీ సభ్యులు మరియు టీచర్స్ కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి టీచర్స్ కాలనీ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ క్రిష్ణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి వారు



మక్తల్ సెప్టెంబర్ 29 వాయిస్ టుడే ప్రతినిధి: శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 60వ సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలలో స్వామివారు లో భక్తులకు సోమవారం శ్రీక్రిష్ణ అవతారంలో దర్శనమిచ్చారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 60వ సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు వంశి జోషి, కౌశిక్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి తెల్లవారుజామున పంచామృతాభిషేకం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజాము నుండి ఆలయానికి విచ్చేసి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకున్నారు. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు వాహనంపై ఆలయం చుట్టూ గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య ఊరేగించారు. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక మహా మంగళహారతి ఇచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వంశీ జోషి, దివి చారి, అరవింద్, గోవిందు రావు, అష్టాచారి, మఠం వాదిరాజ్, బ్రాహ్మణులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గాదేవి మండపంలో పూజ నిర్వహించిన మాజీ ఎంపీపీ



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 29 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం సోమార్ పేట గ్రామంలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద మాజీ ఎంపీపీ ఉట్కూరు వెంకటరమణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకలను సందర్శించి, మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



## దుర్గా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ఏర్పాటు

వాయిస్ టుడే: రాజుల సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన పల్లి మండలం విలాసాగర్ లోని శ్రీ శ్రీ శ్రీ త్రిలింగ సంగమేశ్వర స్వామి ఆలయంలో దేవి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన దుర్గాదేవి భక్తులకు సరస్వతీ దేవిగా దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా పలువురు దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. పండితులు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన నోట్స్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి హాజరై చిన్నారులకు పెన్నులు, నోట్ బుక్కులు, పలకలను పంపిణీ చేశారు.

# గర్రెపల్లి చెరువును ఆహ్లాదకరమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు ప్రారంభమయ్యాయి

## శివుడి విగ్రహం బతుకమ్మ ఘాటు ప్రారంభం

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-29 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని పెద్ద చెరువు వద్ద ఏర్పాటు చేసిన పరమశివుని విగ్రహా ప్రతిష్ఠాపన చేసి అనంతరం బతుకమ్మ ఘాటును గ్రామ ప్రజలతో స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ దాదాపు పదహారు లక్షల రూపాయలతో గర్రెపల్లి చెరువు వద్ద నిర్మించిన విగ్రహాలు ఆహ్లాదాన్ని అందించే విధంగా ఉన్నాయన్నారు.గ్రామంలో చక్కటి వాతావరణాన్ని నెలకొల్పి ప్రజలు సాయంకాలం వేళలో ఆనందంగా గడిపేందుకు గ్రామంలో ఉన్న ప్రకృతిని అందంగా మలిచి ప్రజలకుచేరువలోకి,తీసుకువచ్చేందుకు కృషి చేసిన వారిని అభినందించారు. కన్నా రమేష్ గౌడ్ గ్రామంలో చెరువులో శివుడి విగ్రహాన్ని అలాగే బతుకమ్మ ఘాటును ఏర్పాటు చేసేందుకు దాతల సహకారంతో ముందుకు వచ్చి అకుంఠిత దీక్షతో విగ్రహాలను పూర్తి చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. గర్రెపల్లి లో అతిపెద్ద చెరువు ఉండడం దీని ద్వారా కింది గ్రామాలకు ప్రాణదారగా ఈ నీరు ఉపయోగపడుతుందని రైతుల పొలాలకు ఈ నీరును వినియోగించి పంటలు పండిస్తున్నారన్నారు. పైనుండి వచ్చిన నీరు చెరువులో చేరి నిండుకుండలా ఎప్పుడు కళకళలాడుతుందన్నారు. ఇక్కడి ప్రజలకే కాకుండా మండల ప్రజలకు ఈ ప్రాంతం చక్కటి టూరిజంలా ఉపయోగపడుతుందని అన్నారు. రానున్న రోజులలో మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. విగ్రహల నిర్మాణానికి సహకరించిన ఊరు పెద్దలు దాతలను ఎమ్మెల్యే సన్మానించారు. సమిండ్ల కిషన్ రావు దంపతులు, అమిరి శెట్టి రాధాకృష్ణ దంపతుల తో పాటు రెండు లక్షల యాభై వేల రూపాయలు విగ్రహాల నిర్మాణానికి అందించిన జూపల్లి తిరుమల రావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్నా రమేష్ గౌడ్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కల్లెపల్లి జానీ,శివుడి విగ్రహ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**వెల్లి విరిసిన మహిళా సంబరాలు**

**పెద్దపల్లి డివిజన్ వాచ్మెన్ ఆర్టిజన్స్ అధ్యక్షులు పూసాల రాజ్ కుమార్**

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-29 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో హనుమాన్ నగర్ లో సద్దుల బతుకమ్మ వేడుకలను పెద్దపల్లి డివిజన్ వాచ్మెన్ ఆర్టిజన్స్ అధ్యక్షులు పూసాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూసాల రాజకుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ స్ఫూర్తిని ప్రతిబింబించే సద్దుల బతుకమ్మ పండుగ అని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించిన ఈ వేడుకలు మహిళలు అందరు ఆనందోత్సహాలతో పాల్గొన్నారు.రకరకాల పూలతో మహిళలు రంగురంగుల బతుకమ్మలను అలంకరించి పల్లె వాతావరణ గుర్తు చేసే సాంప్రదాయ పాటలతో బతుకమ్మ కోలాటాలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అనంతరం స్థానిక శంభుని చెరువు లో నిమజ్జనం చేసి, పసుపు ముత్తైదువలు గౌరమ్మను చెంపలకు రాసుకొని తరించారు. బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మున్సిపాలిటీ పోలీస్ సిబ్బంది ఎలాంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు.. సాంప్రదాయ పద్ధతిలో ఆటపాటలు**

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 29 వాయిస్ టుడే ప్రతినిధి: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు నిదర్శనం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షురాలు కాయితి జానకి రెడ్డి అన్నారు,పైలన్ బస్టాండ్ లోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జానకి రెడ్డి హాజరై ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు, ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకుంటున్నా మని తెలిపారు,మహిళలందరూ కూడా ఇంత ఉత్సాహంగా పాల్గొనడము చాలా సంతోషకరమని అన్నారు,ఈ సద్దుల బతుకమ్మ వేడుకల్లో అందంగా బతుకమ్మలను పేర్చిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు,ఈ కార్యక్రమంలో ముందుగా అర్చకులు శంకర్ శర్మ బతుకమ్మల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరంగణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, మల్లికార్జునరావు,బిసి నాయకులు మంజుల రామదాసు, బుజ్జిబాబు, రాములు,శంకర్,రమణ, యాదగిరి,శ్రీను,శంకర్,సాయి,అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం నగర్‌లో వైభవంగా కుంకుమ పూజ, చండీ యాగం, మహా అన్నదానం

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై బండి మోహన్ బాబు**

**మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి. సంపత్ రెడ్డి సులువ చంద్రశేఖర్**



హుజూర్ నగర్ సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్ నగర్ పట్టణంలో సీతారాం నగర్ 25 వార్డులో సోమవారం కనకదుర్గమ్మ సన్నిధానంలో 8వ రోజు సందర్భంగా అమ్మవారి సరస్వతి దేవి అవతారంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు, మహిళా భక్తులకు పెద్ద ఎత్తున కుంకుమ పూజలో పాల్గొన్నారు. చండీయాగ సందర్భంగా యాగంలో శివకృష్ణ లక్ష్మీ దంపతుల చండీయాగం నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఎస్సై మోహన్ బాబు మరియు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల వలె ఈ సంవత్సరము కూడా సీతారాం నగర్ లో ఘనంగా అమ్మవారి ఉత్సవాలను నిర్వహిస్తు ,మహా అన్నదానం కార్యక్రమం దాదాపు 2000 మందికి పైగా ఏర్పాటు చేసినందుకు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

అదేవిధంగా నిమజ్జన కార్యక్రమంలో కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేసుకోవాలి వారు కోరారు. భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమంనకు దాతలు ఐనటువంటి కోతి సాయి శరణి సంపత్ రెడ్డి మరియు సులువ నాగ లక్ష్మి చంద్ర శేఖర్ దంపతులను, విగ్రహ దాత దగ్గుపాటి అంజి, మరియు ఎస్సై బండి మోహన్ బాబు ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు, టౌన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య, రెండో వార్డ్ కాంగ్రెస్ పార్టీ జక్కుల శంబయ్య,7వార్డ్ మాజీ కౌన్సిలర్ వేముల వర లక్ష్మి నాగరాజు, 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వల్లపుదాస్ కృష్ణ గౌడ్,ఉత్తమ్ సోషల్ మీడియా ఇన్చార్జ్ దగ్గుపాటి బాబురావు, హుజూర్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కుక్కడపు మహేష్ గౌడ్, %శీబ% జేఏసీ నాయకులు శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పగిడి నాగేంద్రబాబు, పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్, మరియు కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు ఓర్స్ వెంకన్న, తోట ఉపేందర్, వెన్నం శీను, ములకలపల్లి రాము, తురక రమేష్, దార. నరసింహారావు, గుండెబోయిన నవీన్, పండగ లోకేష్, వెన్నెం నరసింహారావు, వెన్నం రవికుమార్, ధనమూర్తి, తదితరులు పాల్గొన్నారు.రి

## ఎయిర్పోర్ట్‌లో ఏం ఎల్ ఏ మేడిపల్లి సత్యంకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 29 : ఆస్ట్రేలియాలో బతుకమ్మ వేడుకలు ముగించుకొని సోమవారం ఇండియాకు వచ్చిన చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ను హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్ట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు . ఈ సందర్భంగా పలువురు నాయకులు పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు.

## షేక్ నన్ని బేగంకు నియామక పత్రం అందచేస్తున్న ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మరియు కమిటీ ప్రతినిధులు



విజయవాడ రూరల్, వాయిస్ టుడే, సెప్టెంబర్ 29: విజయవాడ రూరల్ కండ్రిక మెయిన్ రోడ్ లో గల కమిటీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా విభాగం అధ్యక్షురాలు షేక్ నసీమా ఆధ్వర్యంలో వైయస్సార్ కాలనీ ప్రాంతానికి చెందిన సోదరీమణి షేక్ నన్ని బేగం తో మాట్లాడి కమిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించి అనంతరం ఆమె మీరు చేస్తున్న సేవా కార్యక్రమాల్లో పోరాటాలలో నేను కూడా భాగస్వామిరాలను అవుతానని అన్న అనంతరం షేక్ నన్ని బేగం ను ఆజాద్ ముస్లిం కమిటీ వైయస్సార్ కాలనీ మహిళా విభాగం జాయింట్ సెక్రటరీగా నియమిస్తూ నియామక పత్రం అందజేసిన ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ఈ సందర్భంగా ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ కమిటీలో బాధ్యత తీసుకున్న ప్రతి ఒక్కరు సేవా భావం కలిగిన మహిళ సోదరీమణులను పెద్ద ఎత్తున కమిటీలో జాయిన్ చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు నూతనంగా ఎన్నికైన షేక్ నన్ని బేగం కు శుభాకాంక్షలు తెలుపుతూ కమిటీలో జాయిన్ చేసిన వైయస్సార్ కాలనీ మహిళా విభాగం కమిటీ అధ్యక్షురాలు షేక్ నసీమాకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా షేక్ సాజిద్ అలీ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ షాకీర్ , రాష్ట్ర కమిటీ సభ్యులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ , ఆర్టీసీ నాగుల్ మీరా పాల్గొన్నారు.



## పోచమ్మ యూత్ వారి అన్న ప్రసాదం కార్యక్రమం

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ కేంద్రంలోని పోచమ్మ యూత్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత ను దర్శించుకొని, అన్నప్రసాదం, కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు, కార్యక్రమంలో పాల్గొన్న ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. పోచమ్మ ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవం సందర్భంగా ఎలక్ట్రిక్ స్కూటీ బంపర్ డ్రా ఏర్పాటు చేశారు. టోకెన్ ధర 100 రూపాయలు పెట్టారు.ముస్తాబాద్ మండల ప్రజలు గ్రామ ప్రజలు భక్తులు ప్రతి ఒక్కరు వినియోగించుకోగలరాని పోచమ్మ సభ్యులు కోరడం జరిగింది.



## కూల్ లైన్‌లో బతుకమ్మ సంబరాలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 29 : కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాత 23వ వార్డు 55వ డివిజన్ కూలీ లైన్ లో అన్ని బజార్లులో వాడవాడలా అన్ని గల్లీలలో పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు అక్కలు చెల్లెమ్మలు, అమ్మలు కుటుంబాలు బంధువులతో కలిసి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బతుకమ్మ సంబరాలలో మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి.ఆర్. యు. సి. సి మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలందరికీ, వార్డు ప్రజలందరికీ మహిళా సోదరీమణులకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## యువత పట్టుదలతో కష్టపడితే ఏదైనా సాధించవచ్చు

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వాయిస్ టుడే: రాజ్యసభ జిల్లా: సెప్టెంబర్ 29: యువత పట్టుదలతో కష్టపడి చదివడంతో పాటు గొప్ప స్థాయికి ఎదగాలని అంక్షాంక్ష ఉంటే తప్పకుండా విజయం సాధిస్తారని వేములవాడ ఎమ్యేల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు..వేములవాడ పట్టణంలోని తిప్పపూర్ కి చెందిన నిరుపేద గీత కార్మిక కుటుంబానికి చెందిన యువకుడు విష్ణువర్ధన్ గ్రూప్ వన్ ఫలితాల్లో 189వ ర్యాంకుతో సత్తా చాటి సిద్దిపేట కలెక్టరేట్లో అసిస్టెంట్ ఆడిటర్ ఆఫీసర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టడంతో వారిని రాష్ట్ర ప్రభుత్వ విప్ అభినందించారు.చిన్నతనం నుండే ఐఏఎస్ ఐపీఎస్ అధికారుల మోటివేషన్ క్లాసులు వినడం ద్వారా తాను కూడా ఉన్నత ఉద్యోగం సివిల్ సర్వీసెస్ చేపట్టాలన్న లక్ష్యం ఏర్పడడంతోనే విష్ణువర్ధన్ గ్రూప్ 1 లో ఉద్యోగం సాదించారని తెలిపారు.



## ప్రజలకు న్యాయం చేయడమే పోలీసుల బాధ్యత : జిల్లా ఎస్పీ డి.జానకి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 29 : పాలమూరు టౌన్ పోలీసు కార్యాలయంలో ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి, జిల్లా నలుమూలల నుండి వచ్చిన పౌరులను కలిసారు. ఈ సందర్భంగా మొత్తం 14 వినతిపత్రాలు స్వీకరించారు. ప్రతి పిర్యాదును శ్రద్ధగా విన్న ఎస్పీ , సంబంధిత విభాగాల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ప్రజల ప్రతి సమస్యను గౌరవప్రదంగా విని తక్షణ చర్యలు తీసుకుంటామని, త్వరితగతిన న్యాయం జరగేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, పారదర్శకతతో సేవలు అందించడం పోలీసు విభాగం ప్రధాన ధ్యేయమని తెలిపారు.జిల్లా ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ భరోసా నిస్తుంది అని ఎస్పీ పేర్కొన్నారు.

## వికలాంగులకు స్థానిక సంస్థ ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలి : కోడిగంటి జైపాల్ రెడ్డి



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ 29 : (నవాబు పేట్) వికలాంగులను కేవలం. పింఛన్ కే పరిమితం చేస్తూ. వికలాంగులు అంటే దేనికి పనికిరాని వారిగా. గుర్తిస్తున్నారని. వికలాంగులను కేవలం. ఓటు బ్యాంకు వాడుకుంటున్నారని. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , వికలాంగుల కార్పొరేషన్. చైర్మన్ వీరయ్య. అధికారంలోకి వచ్చి. 22 నెలలు. గడిచిన వికలాంగులకు చేసింది ఏమీ లేదని. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను. నెరవేర్చాలని. పంచాయతీ మున్సిపాలిటీ స్థానిక ఎన్నికల్లో. వికలాంగుల అవకాశం కల్పించాలని. హక్కుల పోరాట సమితి. కోరడమైనది. ఇచ్చిన మాట ప్రకారం. వికలాంగులకు నాలుగు వేల నుండి. 6000 వరకు పెంచుతామని పింఛను. వెంటనే పెంచాలని. వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు. కళ్ళు గీత కార్మికులకు. బీడీ కార్మికులకు. 2000 నుంచి 4000. వేలు. పెంచుతా మన పింఛను. వెంటనే పెంచాలని. లేకుంటే. ఉద్యమం. వికలాంగుల హక్కుల పోరాట సమితి. వ్యవస్థాపకుడు. శ్రీ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ . ఆధ్వర్యంలో. ముందుకు వెళ్తామని కోరుతున్నాము.